


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 284, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 14-11-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఖర్గే జీ మీ తల్లిని, చెల్లిని చంపిన నిజాంపై కోప్పడండి

సన్యాసులు రాజకీయాల్లోంచి తప్పుకోవాలన్న కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు యూపీ సీఎం యోగి కౌంటర్ ఇచ్చారు.



సన్యాసులు రాజకీయాల్లోంచి తప్పుకోవాలన్న కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు యూపీ సీఎం యోగి కౌంటర్ ఇచ్చారు. ఓట్ల కోసం ఖర్గే తన కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని మిగతా 2లో

## ఝార్కండ్ లో కొనసాగుతున్న తొలి విడత పోలింగ్

ఝార్కండ్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్

ఝార్కండ్ అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలు

మధ్యాహ్నం ఒంటి గంటకు 46.25 శాతం పోలింగ్





ఝార్కండ్ అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభమయ్యాయి. నేడు తొలి విడత పోలింగ్ జరుగుతోంది. ఝార్కండ్ అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలు ఉండగా... మొదటి దశలో మిగతా 2లో

## అమెరికా అధ్యక్షుడు బైడెన్ కంటతడి

అమరులైన సైనికులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగం

తన జీవితంలో దక్కిన గొప్ప గౌరవం ఇదేనని వ్యాఖ్య



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కంటతడి పెట్టారు. సైన్యంలో సేవలందిస్తూ అమరులైన సోల్జర్లను తలుచుకుని భావోద్వేగానికి గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మంగళవారం వెటరన్స్ డే సర్వీస్ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బైడెన్, మిగతా 2లో

## సైకోల అంతు చూసేందుకు పులివెందులలో వైఎస్ సునీత





గత ప్రభుత్వ హయాంలో తమను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో తీవ్ర అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత నిర్ణయించుకున్నారు.

వర్రా రవీందర్ రెడ్డిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల విచారణలో అతడు కీలక విషయాలను బహిర్గతం చేశాడు.

కడప, : గత ప్రభుత్వ హయాంలో తమను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో మిగతా 2లో

## ఏపీలో స్మార్ట్ మీటర్ల పేరుతో మరో డ్రామా



- ఏపీలో స్మార్ట్ మీటర్ల పేరుతో మరో డ్రామాకు తెర లేపారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవినేని అవినాష్.
- ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ ప్రచారం చేసి.. అధికారంలోకి వచ్చాక పథకాలను అమలు చేయడంలేదన్నారు.

విజయవాడ: ఏపీలో స్మార్ట్ మీటర్ల పేరుతో మరో డ్రామాకు తెర లేపారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవినేని అవినాష్. ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ ప్రచారం చేసి.. అధికారంలోకి మిగతా 2లో

# నాలుగు కారిడార్లలో మెట్రో నిర్మాణం

ఎన్నాళ్ల నుంచో ఏపీ వాసులు ఎదురుచూస్తున్న తరుణం.. త్వరలోనే విశాఖలో మెట్రో పరుగులు పెట్టనుంది.

బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రయాణికుల కష్టాలను తీరుస్తోన్న మెట్రో..త్వరలోనే వైజాగ్ లోనూ అందుబాటులోకి రానుంది.

దీనిపై మంత్రి పొంగూరు నారాయణ అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చారు.

అసెంబ్లీలో నిర్వహించిన ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

గత ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడ నగరాలకు మెట్రో రైల్ రాకుండా కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు.



ఎన్నాళ్ల నుంచో ఏపీ వాసులు ఎదురుచూస్తున్న తరుణం.. త్వరలోనే విశాఖలో మెట్రో పరుగులు పెట్టనుంది. బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రయాణికుల కష్టాలను తీరుస్తోన్న మెట్రో..త్వరలోనే వైజాగ్ లోనూ మిగతా 2లో

# అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు.

ఆ కూటమిలో ఉన్న పార్టీలన్నీ అవినీతికి మారుపేరు అని మండిపడ్డారు.

ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

కాంగ్రెస్ రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీ అని ధ్వజం

మహారాష్ట్రలో మోదీ ఎన్నికల ప్రచారం

చంద్రాపూర్/షోలాపూర్: మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి



విరుచుకుపడ్డారు. ఆ కూటమిలో ఉన్న పార్టీలన్నీ అవినీతికి మారుపేరు అని మండిపడ్డారు. అవినీతి పార్టీలు జట్టుకట్టాయని అన్నారు. అభివృద్ధికి బ్రేకులు వేయడంలో ఎంవీఏ పార్టీలు పీహెచ్‌డీ చేశాయని, కాంగ్రెస్ పార్టీ డబుల్ పీహెచ్‌డీ చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం చంద్రాపూర్, షోలాపూర్‌లో ఎన్నికల ప్రచార సభల్లో మిగతా 2లో

## ఆ వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదలుచుకోలేదు



వయనాడ్‌లో పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ప్రియాంక గాంధీ

ప్రజలు తనకు అవకాశం ఇస్తారని భావిస్తున్నానన్న ప్రియాంక గాంధీ

కొండచరియలు విరిగిపడితే కేంద్రం సాయంపై మీడియా ప్రతినిధి ప్రశ్న

స్పందించేందుకు నిరాకరించిన ప్రియాంక గాంధీ

ప్రస్తుతం తాను వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదలుచుకోలేదని మిగతా 2లో

# మంత్రి నారా లోకేష్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

- 'హోంమంత్రి పై అసభ్య పోస్టులు'.. వైసీపీ కార్యకర్తను పోలీసులకు పట్టించిన మాజీ మంత్రి
- వైసీపీ నాయకులపై అనుచిత పోస్టులు పెట్టిస్తున్న మంత్రి లోకేష్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు.
- గుంటూరు జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది క్రితం టీడీపీ ) చేసిన ఫిర్యాదుపై ఇప్పుడు అరెస్టులు చేయడం దారుణమని అన్నారు.

వైసీపీ నాయకులపై అనుచిత పోస్టులు పెట్టిస్తున్న మంత్రి లోకేష్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు.



గుంటూరు జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది క్రితం టీడీపీ ) చేసిన ఫిర్యాదుపై ఇప్పుడు అరెస్టులు చేయడం దారుణమని అన్నారు.వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కుటుంబ సభ్యులపై , నాయకులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టారని ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మీకో న్యాయం. మాకో న్యాయమా అంటూ నిలదీశారు. తప్పుడు కేసులతో భయపెట్టాలని చూస్తున్నాయని, ఎప్పటికైనా తప్పుడుకేసులు కోర్టులో రుజువు కావని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పులు మీద తప్పుడు చేస్తున్నారని విమర్శించారు.నిష్పక్షపాతంగా మిగతా 2లో

## బతుకమ్మ కుంట ప్రాంతంలో ఎలాంటి ఇళ్ల కూల్చివేతలు ఉండవు



- హైడ్రా విషయంలో ఎటువంటి భయాందోళనలు అక్కర్లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు.
- ఆక్రమించిన స్థలాల్లో నివాసం ఉన్నప్పటికీ అలాంటి వారి టచ్ కూడా చేయడం లేదని కేవలం ఖాళీగా ప్రాంతాలను పునరుద్ధరిస్తామన్నారు
- బుతకమ్మ కుంట పునరుద్ధరణపై స్థానికులతో రంగనాథ్ చర్చించారు.

హైడ్రా విషయంలో ఎటువంటి భయాందోళనలు అక్కర్లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఆక్రమించిన స్థలాల్లో నివాసం ఉన్నప్పటికీ అలాంటి వారి టచ్ కూడా చేయడం లేదని కేవలం ఖాళీగా ప్రాంతాలను పునరుద్ధరిస్తామన్నారు.బుధవారం అంబర్ పేట బతుకమ్మ కుంటను మిగతా 2లో

రాష్ట్రంలో పరస్పర అవగాహనతో ముందుకెళ్తున్నాయి

కొన్నిసార్లు ప్రత్యక్షంగా, మరికొన్ని సందర్భాల్లో పరోక్షంగా సహకరించుకుంటున్నాయి

ఓ అవినీతి కేసులో కేటీఆర్ విచారణకు అనుమతి కోరితే గవర్నర్ కార్యాలయం పెండింగ్‌లో పెట్టింది

మరోవైపు కేంద్ర మంత్రులను కేటీఆర్ కలిశారు.. విచారణ భయంతోనే ఢిల్లీ వచ్చారు

మహారాష్ట్రలో కేసీఆర్ అభ్యర్థులను నిలపలేదేం?

దక్షిణాది రాష్ట్రాలపై మోదీ ప్రభుత్వం శీతకన్ను వేస్తోంది

దక్షిణాది రాష్ట్రాల ఆదాయంతో కేంద్రం నడుస్తున్నా..ఆ రాష్ట్రాలను పట్టించుకోవడం లేదు

'నియోజకవర్గాల పునర్విభజన'పై కేంద్రం కమిషన్ ఏర్పాటు చేయాలన్న సీఎం

ప్రాణాలు, పదవులు త్యాగం చేసిన గాంధీ కుటుంబానికి డబ్బు అవసరం ఏముందని వ్యాఖ్య

# బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు

### 'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు




న్యూఢిల్లీ: రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు పరస్పర అవగాహనతో ముందుకెళ్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా, మరికొన్ని సందర్భాల్లో పరోక్షంగా రెండు పార్టీలూ సహకరించుకుంటున్నాయని చెప్పారు. 'అవినీతికి సంబంధించిన ఓ కేసులో కేటీఆర్‌ను 17 (ఎ) కింద విచారించేందుకు రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం.. గవర్నర్ అనుమతి కోరింది. కానీ గత 15 రోజులుగా గవర్నర్ కార్యాలయం దీన్ని పెండింగ్‌లో పెట్టింది. ఇదే సమయంలో కేటీఆర్ ఢిల్లీ వచ్చి కేంద్ర మంత్రులను కలిశారు. దీన్నెలా చూడాలి? ఏసీబీ విచారణ భయంతోనే ఆయన ఢిల్లీ వచ్చారు. కేంద్రం కూడా గవర్నర్‌ను పిలిపించిందని అంటున్నారు. అదెంత వరకు నిజమో తెలియదు. మరోపక్క మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి, అభ్యర్థులను బరిలో నిలుపుతామన్న కేసీఆర్ ఎందుకు నిలపలేదు? మహారాష్ట్ర వైపు ఎందుకు మిగతా 2లో

## ప్రజల తరపున మాట్లాడటమే నరేందర్ రెడ్డి చేసిన తప్పా



- ప్రజల తరపున మాట్లాడమే నరేంద్ రెడ్డి చేసిన తప్పా అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.
- నరేందర్ రెడ్డి భార్యను ఆమె పరామర్శించారు.
- ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అరెస్ట్‌పై సబిత స్పందించారు.

ప్రజల తరపున మాట్లాడమే నరేంద్ రెడ్డి చేసిన తప్పా అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.నరేందర్ రెడ్డి భార్యను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అరెస్ట్‌పై సబిత స్పందించారు. నరేందర్ రెడ్డి మిగతా 2లో

అఖండ భూమి

గురువారం 14-11-2024

## ఖర్గే జీ మీ తల్లిని, చెల్లిని చంపిన నిజాంపై కోప్పడండి



మర్చిపోయారని అన్నారు. ఖర్గే చిన్నప్పటి ఘటనలను గుర్తు చేస్తూ.. 1948లో ఖర్గే తల్లిని, సోదరిని హైదరాబాద్ నిజాం రజాకార్లు హత్య చేశారని, ఆయన ఊరు మొత్తాన్ని తగలబెట్టేశారని అన్నారు. మంగళవారం నాడు మహారాష్ట్రలోని అచల్‌పూర్‌లో నిర్వహించిన ఎలక్షన్ ర్యాలీలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'బటేంగే తో కటేంగే' అంటే మీకు కోపం వస్తోంది కదా. దాన్ని నాపై కాదు.. హైదరాబాద్ నిజాంపై చూపించండి. రజాకార్లు మీ ఊరిని తగలబెట్టారు. హిందువుల్ని దారుణంగా చంపేశారు. మీ తల్లిని, చెల్లిని, మీ కుటుంబీకుల్ని క్రూరంగా హత్య చేశారు. కులాలుగా విడిపోతే జరిగే నష్టమిదే. ఓటు బ్యాంకు కోసం మీరు దాన్ని మర్చిపోయారు' అంటూ కౌంటర్ ఇచ్చారు. అంతేకాకుండా విడిపోయి ఉంటే జరిగే నష్టం గురించి తెలిసి కూడా ఖర్గే ఆ విషయాన్ని ఒప్పుకోలేకపోతున్నారని,?బహుశా ఆ విషయాన్ని అంగీకరిస్తే ముస్లిం ఓట్లు పోతాయని భయపడుతున్నారేమోనని ఎద్దేవా చేశారు.?

## ఝార్కండ్ లో కొనసాగుతున్న తొలి విడత పోలింగ్




43 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ 43 నియోజకవర్గాల్లో 683 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 46.25 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది. ఇక, ఝార్కండ్ లోని మిగిలిన 38 స్థానాల్లో ఈ నెల 20న రెండో విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. గతంతో పోల్చితే ఈసారి ఝార?ండ్ లో ఎన్నికల వాతావరణం వాడీవేడిగా ఉంది. జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమి అధికారం నిలుపుకోవడానికి సర్వశక్తులు ఒడ్డి ప్రయత్నిస్తుండగా... ఝార?ండ్ లో కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉంది.

## అమెరికా అధ్యక్షుడు బైడెన్ కంటతడి



వైస్ ప్రెసిడెంట్ కమలా హ్యారిస్ పాల్గొన్నారు. అమరుల సేవలను గుర్తు చేసుకుంటూ 'గాడ్ బ్లెస్ అమెరికా' పాట ఆలపిస్తూ బైడెన్ కంటతడి పెట్టడం, ఆ తర్వాత కన్నీళ్లను తుడుచుకోవడం వీడియోలో కనిపించింది. అనంతరం బైడెన్ మాట్లాడుతూ.. కమాండర్ ఇన్ చీఫ్ గా తాను ఇక్కడ నిలబడడం ఇదే చివరిసారని అన్నారు. జీవితంలో తనకు దక్కిన గొప్ప గౌరవం ఇదేనని చెప్పారు. తన కుమారుడు బ్యూ బైడెన్ కూడా ఇరాక్ లో ఏడాది పాటు పనిచేశాడని చెప్పారు. కాగా, బైడెన్ కుమారుడు బ్యూ బైడెన్ 2015 లో గ్లియోబ్లాస్టోమా వ్యాధి కారణంగా చనిపోయాడు.

## ఆ వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదలుచుకోలేదు



ఏఐసీసీ అగ్రనాయకురాలు, వయనాడ్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీ అన్నారు. వయనాడ్ ఉపఎన్నికకు ఈరోజు పోలింగ్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో పలు పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశం ఇస్తారని భావిస్తున్నానని తెలిపారు. వారు తనపై చూపించిన ప్రేమను తిరిగి వారికి ఇవ్వాలనుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా , కొండచరియలు విరిగిపడిన వయనాడ్ ప్రజలకు కేంద్రం నుంచి సహాయం అందలేదు కదా అని మీడియా ప్రతినిధులు వివిధ అంశాలపై ప్రశ్నించారు. దానికి ప్రియాంకగాంధీ స్పందిస్తూ... తాను ఇలాంటి వివాదాస్పద అంశాల జోలికి వెళ్లదలుచుకోలేదన్నారు. 2019, 2024 లోక్ సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి రాహుల్ గాంధీ రెండుసార్లు గెలిచారు. రెండు స్థానాల్లో గెలిచిన రాహుల్ గాంధీ, వయనాడ్ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడి నుంచి ప్రియాంకగాంధీ పోటీ చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రియాంక గాంధీ, సీపీఐ నుంచి సత్యన్ మొకెరి, బీజేపీ నుంచి నవ్య హరిదాస్ పోటీ చేస్తున్నారు.

## బతుకమ్మ కుంట ప్రాంతంలో ఎలాంటి ఇళ్ల కూల్చివేతలు ఉండవు

ఆయన సందర్శించారు. బుతకమ్మ కుంట పునరుద్ధరణపై స్థానికులతో రంగనాథ్ చర్చించారు. తమ ఇళ్లను కూలుస్తారా అని ప్రశ్నించగా ఇళ్లు, నివాస స్థలాల జోలికి వెళ్లబోమని కమిషనర్ స్పష్టం చేశారు. 1962 లెక్కల ప్రకారం బతుకమ్మకుంట 16.13 ఎకరాల విస్తీర్ణంలో ఉందని కానీ ప్రస్తుతం 5.15 ఎకరాలకు కుచించుకుపోయిందన్నారు. స్థానికుల విజ్ఞప్తితోనే బతుకమ్మ కుంట పునరుద్ధరణకు హైడ్రా నిర్ణయం తీసుకుందన్నారు.రెండు నెలల్లో బతుకమ్మ కుంటను పునరుద్ధరిస్తామన్నారు. హైడ్రా ఎఫెక్టుతో నగరంలో రిజిస్ట్రేషన్లు పడిపోయాయని వస్తున్న ప్రచారంపై స్పందిస్తూ రిజిస్ట్రేషన్లు పెరిగాయని చెప్పడానికి లెక్కలు కూడా ఉన్నాయన్నారు. అన్ని పార్టీల నేతలు కూడా బతుకమ్మ కుంట పునరుద్ధరణ కోసం నన్ను కలిశారని, త్వరలోనే హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరణ చర్యలు ప్రారంభమవుతాయన్నారు. అన్ని శాఖల అధికారులతో ఇప్పటికే చర్చించామన్నారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా బతుకమ్మ కుంట ఆక్రమణలపై గత కొంత కాలంగా కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఆందళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

## ప్రజల తరపున మాట్లాడటమే నరేందర్ రెడ్డి చేసిన తప్పా

రైతుల కోసం పోరాటం చేశారని తెలిపారు. బీఆర్ఎస్ నేతల అరెస్ట్ కొత్తేంకాదున్నారు. అధికారులపై జరిగిన దాడి బాధాకరమన్నారు. లగచర్లలో నరేందర్ రెడ్డి చేసిన తప్పేంటన్ని ప్రశ్నించారు. ఫార్మా నిర్వాసితులకు భరోసా కల్పించకుండా నరేందర్ రెడ్డిని బాధ్యుడిని చేస్తున్నారని సబిత మండిపడ్డారు. భూములు పోతున్న రైతులకు నరేందర్ రెడ్డి అండగా నిలిచారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రైతుల తరపున నిలబడటం నరేందర్ రెడ్డి హక్కు అని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతోందని, అందుకే నరేందర్ రెడ్డి అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. నేతలు, కార్యకర్తలు ఫోన్ చేస్తే నాయకులు మాట్లాడతారని చెప్పారు. ఫోన్ మాట్లాడినంత మాత్రనా అందులో కుట్ర ఏముందని సబితా ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఫార్మా నిర్వాసితులతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడి, కచ్చితంగా ఒప్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలా చేయకుండా అహంకారపూరితంగా నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయించారని సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యానించారు.

## ఏపీలో స్మార్ట్ మీటర్ల పేరుతో మరో డ్రామా

వచ్చాక పథకాలను అమలు చేయడంలేదన్నారు. ఇది శంకుస్థాపనల ప్రభుత్వమే కానీ.. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం కాదంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన ఏ హామీ అమలు కాలేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో కార్పొరేషన్లలో మంజూరైన పనులకు శంకుస్థాపనలు చేస్తూ కూటమి నేతలు కాలక్షేపం చేస్తున్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆరు నెలల కాలంలో చేసిందేమీ లేదు. రోడ్లు, డ్రైనేజీ, ఇతర సమస్యలన్నీ అలాగే ఉన్నాయి. ఇది శంకుస్థాపనల ప్రభుత్వమే కానీ.. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం కాదు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రారంభించి చివరి దశలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి. లేనిపక్షంలో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఏపీలో కూటమి నేతలు స్మార్ట్ మీటర్ల పేరుతో మరో డ్రామాకు తెర లేపారు. గతంలో వైఎస్ జగన్‌పై కూటమి నేతలు నిందలు వేశారు. దానికి ఇప్పుడు ఏ సమాధానం చెబుతారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రచారం చేసుకుని అధికారంలోకి వచ్చారు. ఆ పథకాలు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి?. ఎన్నికల ముందు ఉదయం అవ్వగానే పథకాల గురించి ఫోన్లు చేసి వివరించారు. పథకాలు ఎవరెవరికి అందాయి ఇప్పుడు ఫోన్లు చేసి కనుక్కోండి. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఏమైపోయాయి. మీకు చేతనైతే ఇచ్చిన హామీలు నెరవేర్చి నిజాయితీ నిరూపించుకోండి. లయోలా కాలేజీ వాకర్స్ కు గద్దె రామ్మోహన్ పెద్ద పెద్ద హామీలు ఇచ్చారు. వాళ్లని రెచ్చగొట్టి ఇప్పుడు కేసుల్లో ఇరికించారు. లయోలా కాలేజ్ యాజమాన్యానికి వాకర్స్‌ని అనుమతించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాబోయే రోజుల్లో తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇళ్ల పట్టాలు ఇస్తామని ప్రజలను నమ్మించారు. వారికి న్యాయం చేయండి. ప్రజల పక్షాన మేము పోరాటం చేస్తూనే ఉంటాం' అని చెప్పారు.

# బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు

కన్నెత్తి చూడటం లేదు? మోదీకి వ్యతిరేకంగా ఒక్క ప్రకటన ఎందుకు చేయలేదు? తెలంగాణకు మద్దతుగా నిలిచిన శరద్ పవార్ పార్టీకి మద్దతుగా అయినా ఒక్కపని ఎందుకు చేయలేదు?..'సీఎం నిలదీశారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలో నిర్వహించిన 'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

జనాభా ఆధారంగా నిధుల పంపకాలా?

'దక్షిణాది రాష్ట్రాలపై ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శీతకన్ను వేస్తోంది. దక్షిణాది రాష్ట్రాల ఆదాయంతో కేంద్రం నడుస్తున్నా.. ఆ రాష్ట్రాలను మాత్రం చిన్నచూపు చూస్తోంది. కేంద్రం నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు వస్తున్న నిధుల్లో కోత స్పష్టంగా కనిపిస్తోంది. ఇటువంటి సంకుచిత దృష్టి దేశానికి మంచిది కాదు. తెలంగాణ నుంచి ఒక రూపాయి దేశానికి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో బిహార్ రూపాయి ఇస్తే రూ.7.06, ఉత్తర్‌ప్రదేశ్ రూపాయి ఇస్తే రూ.2.73 పొందుతున్నాయి.మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులకు మోదీ మద్దతు ఇస్తే ప్రతి రాష్ట్రం ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను తయారు చేయగలదు. కుటుంబ నియంత్రణ చేయాలని ఒత్తిడి పెట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు జనాభా ఆధారంగా నిధుల పంపకాలు ఎలా చేస్తుంది? మరోవైపు ప్రస్తుత జనాభా ఆధారంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. అందువల్ల 1971 జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలి. నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ (సూచన నిబంధనలు) కోసం కేంద్రం ఒక కమిషన్ ఏర్పాటు చేయాలి..'అని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మోదీ గుజరాత్‌కు ప్రధానిలా వ్యవహరిస్తున్నారు

'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోదీ గుజరాత్ సీఎంగా ఉండి గుజరాత్ మోడల్‌కు చేసిన ప్రచారానికి కేంద్రం ఎలాంటి ఆటంకం కలిగించలేదు. కానీ ఇప్పుడు ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను విస్మరిస్తున్నారు. ఆ రాష్ట్రాలను ఖతం చేసేందుకు ఆయన స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా పెట్టుబడిదారు ప్రయత్నిస్తే గుజరాత్ వెళ్లమని ప్రధానమంత్రి కార్యాలయం చెబుతోంది. ఆయన దేశ ప్రధానమంత్రిగా కాకుండా గుజరాత్‌కు ప్రధానమంత్రిలా వ్యవహరిస్తున్నారు..'అని సీఎం ధ్వజమెత్తారు.

ఇందిరమ్మ మనవడు ఉండేందుకు ఒక్క గది లేదు

'తెలంగాణను కాంగ్రెస్ అధిష్టానం ఏటీఎంగా మార్చుకుందని మోదీ ఆరోపిస్తున్నారు. పదేపదే గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ఆ రాష్ట్రం ఏటీఎం..ఈ రాష్ట్రం ఏటీఎం అని ప్రధానమంత్రి హోదాలో ఆరోపణలు చేస్తున్నారు. ఇది సరైంది కాదు. ఎవరో కార్యకర్త, చిన్నాచితకా నేతలు వ్యాఖ్యలు చేస్తే వదిలేయవచ్చు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జవహర్‌లాల్ నెహ్రూ, మోతీలాల్ నెహ్రూ పదేళ్లకు పైగా జైలు జీవితం గడిపారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ప్రధానమంత్రి పదవి స్వీకరించే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ప్రాణాలను, పదవులను, ఇళ్లను త్యాగాలు చేసినవాళ్లకి డబ్బులెందుకు? మారుమూలన ఉన్న ఆదివాసీలకు ఇందిరమ్మ ఇళ్లు ఉన్నాయి. కానీ అదే ఇందిరమ్మ మనవడికి ఉండడానికి ఒక్క గది లేదు..'అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

మోదీ రాజకీయాలకు ఎక్స్‌పైరీ డేట్ వచ్చేసింది

రహస్య ఎజెండాను బయటపెట్టడంలో కాంగ్రెస్ విజయం సాధించింది. ప్రతి ఎన్నికల్లో మోదీ భావోద్వేగంతో కూడిన, విభజన రాజకీయాలు చేస్తున్నారు. వాటికి ఎక్స్‌పైరీ డేట్ వచ్చేసింది. కాంగ్రెస్ పార్టీ సైతం రాజకీయ ఫార్మాట్ మార్చుకోవాలి. టెస్ట్ మ్యాచ్‌లు ఆడటం మానేసి, 20-20 ఫార్మాట్ ఆడాలి..'అని రేవంత్ అన్నారు.

నాయుడు, నితీశ్ లాంటి వారితో కేంద్రం నడుస్తోంది

'గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ ముమ్మాటికీ ఓటమి పాలయ్యారు. బీజేపీ ఈ దఫా 400 సీట్లు అని నినదించినా, 240 సీట్లే సాధించారు. కానీ కాంగ్రెస్ 40 నుంచి వందకు చేరింది. నంబర్లు చూస్తే ఎవరు గెలిచారో తెలుస్తుంది. ఇది బీజేపీ ఓటమి కాదు.. మోదీ ఓటమి. ఇప్పుడు నాయుడు, నితీశ్ లాంటి కొందరి సహకారంతో ప్రభుత్వం నడుస్తోంది.. ఇది మోదీ ఓటమే.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు..

'తెలంగాణ రైజింగ్ అంటే ప్రతి ఒక్కరికీ సమా న అవకాశాలు కల్పించడం. ఇదే తెలంగాణ మోడల్. సుపరిపాలన తెలంగాణ మోడల్. దాని అర్థం సంక్షేమం, అభివృద్ధి. కేవలం సంక్షేమం చేపడితే అభివృద్ధి ఉండదు. కేవలం అభివృద్ధిపై దృష్టి పెడితే పేదలకు ఏం దక్కదు. ఈ రెండింటినీ సమతుల్యం చేయడమే సుపరిపాలన. దానిని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తున్నాం. పదేళ్లలో కేసీఆర్ పదిసార్లు సచివాలయానికి రాలేదు. నేను పది నెలలుగా ప్రతిరోజూ సచివాలయానికి వెళుతున్నా. ప్రతిపక్షంలో ఉండి ఆయన శాసనసభకు రావడం లేదు. వాళ్లు ధర్నా చౌక్‌ను మూసివేశారు. నేను అదే ధర్నా చౌక్‌ను ఓపెన్ చేశా. ఇప్పుడు హరీశ్‌రావు, కేటీఆర్ కూడా వారానికి రెండుసార్లు వచ్చి ధర్నా చౌక్‌కు వచ్చి కూర్చుంటున్నారు. మేం ఎంత ప్రజాస్వామ్యయుతంగా ఉన్నామో చూడండి. తెలంగాణ అప్రోచ్‌నే కాంగ్రెస్ అప్రోచ్. తెలంగాణ రైజింగ్ కాంగ్రెస్ అప్రోచ్..'అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తాను గతంలో కేసీఆర్‌కు ఫైనాన్స్ చేశానని.. టీఆర్ఎస్‌లో ఎన్నడూ పని చేయలేదని చెప్పారు. చంద్రబాబు నాయుడితో కలిసి పని చేశానని అన్నారు. అమెరికా ఎలక్టోరల్ సిస్టమ్‌లో తెలుగు ప్రజలు ఉన్నారని, వారు ఇప్పుడు అక్కడి ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని రేవంత్ చెప్పారు.

లగచర్ల ఘటనలో ఎవర్నీ వదిలిపెట్టం

ఎంతటివారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందే

గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు

కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో సోమవారం కలెక్టర్, ఇతర అధికారులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఎం అన్నా రు. దాడులకు ప్రోత్సహించేవారిని, అండగా ఉన్న వారిని కూడా వదిలిపెట్టబోమని చెప్పారు. అలాంటివారు ఎంతటి వారై నా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హెచ్చరించా రు. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా తన బంధువులు కాదని, సృజన్‌రెడ్డికి బీ ఆర్ఎస్ హయాంలోనే వేల కోట్ల కాంట్రాక్టులు వచ్చాయ ని చెప్పారు. ఈ%-%రేస్ స్కామ్ నుంచి తప్పించుకు నేందుకే కేటీఆర్ ఢిల్లీ వచ్చారని.. గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు ఉంటాయని అన్నారు. అవినీతి పార్టీ అయిన బీజేపీ ని అంతం చేస్తామన్న కేటీఆర్ ఇప్పుడు ఎలా బీజేపీ నేతలను కలుస్తున్నారని నిలదీశారు.

## నాలుగు కారిడార్లలో మెట్రో నిర్మాణం

అందుబాటులోకి రానుంది. దీనిపై మంత్రి పొంగూరు నారాయణ అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో నిర్వహించిన ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖ టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా విశాఖకు మెట్రో ప్రాజెక్ట్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడ నగరాలకు మెట్రో రైల్ రాకుండా కక్షపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. మెట్రో రైల్ ప్రాజెక్ట్ పై కేంద్రం నుంచి అనుమతి రాగానే.. ముందుకెళ్తామని స్పష్టం చేశారు. 2014 విభజన చట్టంలోని 13వ షెడ్యూల్ ఐటం 12 ప్రకారం విజయవాడ, విశాఖకు మెట్రో రైలు పై ఫీజిబులిటీ రిపోర్ట్ ఇవ్వాలని పొందుపరిచారు. దీని ప్రకారం 2014లో డీపీఆర్ సిద్ధం చేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ కు నాటి టీడీపీ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఆ తర్వాత 2015లోనే డీఎంఆర్సీ ఏపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. విశాఖపట్నంకు సంబంధించి 42.5 కిమీల నెట్ వర్క్ తో మూడు కారిడార్లతో మీడియం మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చారు. 2019 ఏప్రిల్ లో టెండర్లు పిలవగా కొన్ని కంపెనీలు బిడ్లు కూడా దాఖలు చేసాయి.. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసి ఉంటే విశాఖపట్నంతో పాటు విజయవాడకు మెట్రో రైలు వచ్చి ఉండేది. కానీ విశాఖపట్నంలో భోగాపురం వరకూ పొడిగింపు సాకుతో ప్రాజెక్ట్ ను పెండింగ్ లో పెట్టేసారని మంత్రి నారాయణ తెలిపారు. తిరిగి 2020 మార్చి 19 వ తేదీన గుర్గాంకు చెందిన వీఎంటీసీ అనే కంపెనీకి విశాఖ మెట్రో డీపీఆర్ బాధ్యతలు అప్పగించగా.. మొత్తం 76.9 కిలోమీటర్లతో 14,300 కోట్ల ఖర్చుతో నాలుగు కారిడార్లలో ఏర్పాటుకు డీపీఆర్ ఇచ్చిందన్నారు. 2021 ఏప్రిల్ లోనే డీపీఆర్ ఇచ్చినప్పటికీ 2023 డిసెంబర్ 15వ తేదీ వరకూ గత వైసీపీ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు నారాయణ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కలకత్తా మెట్రో రైల్ తరహాలో వందశాతం కేంద్ర ప్రభుత్వం భరించేలా రైల్వే శాఖకు అప్పగించేలా కేంద్రం ముందు ప్రతిపాదన ఉంచామన్నారు. దీనికి సంబంధించి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రికి లేఖ ఇవ్వడంతో పాటు సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాసారని చెప్పారు. రెండు దశల్లో నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇచ్చామన్నారు.

నాలుగు కారిడార్లలో మెట్రో..

మొదటి దశలో 46.23 కిమీ మేర మూడు కారిడార్లలో నిర్మాణం చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. మొదటి కారిడార్ ను స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ 34.4 కిమీ మేర రెండో కారిడార్ లో గురుద్వార నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకూ 5.07 కిమీ మేర మూడో కారిడార్ లో తాటిచెట్ల పాలెం నుంచి చిన వాల్తేరు వరకూ 6.75 కిమీ మేర ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. మొత్తంగా 46.23 కిమీ మేర 42 స్టేషన్లతో నిర్మించే ప్రాజెక్ట్ కు 11,498 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసామన్నారు. ఇక రెండో దశలో కొమ్మాది జంక్షన్ నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకూ 30.67 కిమీ మేర 12 స్టేషన్ల తో మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు మంత్రి నారాయణ. అయితే విశాఖ మెట్రో కారిడార్ వెళ్లే మార్గంలో ఎక్కువ క్రాసింగ్స్ వస్తున్న అంశాన్ని కూటమి నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని, ప్రతి క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా కార్ షెడ్, ఎండాడ, హనుమంతుని వాక, మద్దిలపాలెం, విప్రో జంక్షన్ గురుద్వారా, అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, గాజువాక, స్టీల్ ప్లాంట్ జంక్షన్ల వద్ద టూ లెవల్ మెట్రో, ఫ్లై ఓవర్ లు నిర్మించే ప్రతిపాదన కూడా చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీ మెట్రో అధికారులు విశాఖ, విజయవాడకు లైట్ మెట్రోను సిఫారసు చేశారని మంత్రి నారాయణ అన్నారు. గతంలో ఇచ్చిన టెండర్లను వైసీపీ ప్రభుత్వం 2019లో క్యాన్సిల్ చేసిందని అన్నారు. అప్పటి ప్రభుత్వానికి మెట్రో చేయాలనే ఉద్దేశమే లేదని విమర్శించారు. అయితే కేంద్రంతో మాట్లాడి కలకత్తా మోడల్‌లో మెట్రో ప్రాజెక్టును...విశాఖ మెట్రోల రైలుపై మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు. త్వరలోనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రారభించనున్నట్లు అసెంబ్లీ సాక్షిగా మంత్రి తెలిపారు. బుధవారం ఉదయం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవగా.. స్పీకర్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైల్‌పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. 2018లో మెట్రోరైల్ టెండర్‌ల వరకూ వెళ్లిపోయిందని.. అయితే విశాఖపట్నం ఓ ప్యాలెస్ కట్టుకోవడానికే పరిమితం అయ్యారని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. కోల్‌కతాలో మొత్తం మెట్రోకు కేంద్రం నిధులు ఇచ్చిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు విభజన చట్టంలో ఉందని ఎమ్మెల్యే వెల్లడించారు. మెట్రోరైల్ ఫస్ట్ ఫేజ్‌లో మరో ఆరు కిలోమీటర్లు పెంచితే మరింత ఉపయోగం ఉంటుందని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు అభిప్రాయపడ్డారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం ఫీజిబుల్ రిపోర్టు తయారు చేసి ఇవ్వమన్నారని.. 2015లో డీపీఆర్ తయారు చేసి ఇచ్చామని తెలిపారు. అప్పుడు మీడియం మెట్రో అన్నారని.. 2016లో పీపీపీ మాడల్‌లో చెప్పారన్నారు. న్యూ మెట్రో పాలసీ ప్రకారం ధరఖాస్తు చేయమని తరువాత చెప్పారని తెలిపారు. ఢిల్లీ మెట్రో అధికారులు విశాఖ, విజయవాడకు లైట్ మెట్రోను సిఫారస్సు చేశారన్నారు. గతంలో ఇచ్చిన టెండర్లను వైసీపీ ప్రభుత్వం 2019లో క్యాన్సిల్ చేసిందని అన్నారు. అప్పటి ప్రభుత్వానికి మెట్రో చేయాలనే ఉద్దేశమే లేదని విమర్శించారు. అయితే కేంద్రంతో మాట్లాడి కలకత్తా మోడల్‌లో మెట్రో ప్రాజెక్టును ముందుకు తీసుకువవెళతామని స్పష్టం చేశారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై సమగ్ర రవాణా ప్రణాళికను (సీఎంపీ) సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ ప్రణాళికను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లుచెప్పారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ప్రాజెక్ట్ పనులు ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వం విశాఖ, విజయవాడకు మెట్రో రైల్ రాకుండా కక్షపూరితంగా పక్కన పెట్టేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు పొడిగించాలనే సాకుతో డీపీఆర్‌ను నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెట్రో ప్రాజెక్ట్‌పై స్వయంగా కేంద్రమంత్రిని కలిసినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు కూడా ప్రధాని మోడీకి లేఖ రాశారన్నారు. విశాఖపట్నంలో మొత్తం 76.90 కిలో మీటర్ల మేర రెండు ఫేజ్‌లలో నాలుగు కారిడార్లలో మెట్రో నిర్మాణం చేపడతామని అసెంబ్లీలో మంత్రి నారాయణ ప్రకటించారు.

# అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి చేయడం చేతకాని పార్టీలకు అభివృద్ధిని అడ్డుకోవడం మాత్రమే తెలుసని విమర్శించారు. చంద్రాపూర్ ప్రజలు రైలు మార్గం కావాలని దశాబ్దాలుగా కోరుతున్నారని, కాంగ్రెస్ కూటమి ఆ ప్రయత్నం నెరవేరనివ్వలేదని అన్నారు. మహాయుతి పాలనలో మహారాష్ట్రలో ప్రతిపక్షాలకు అందనంత వేగంతో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. మరో ఐదేళ్లపాటు ఇదే వేగంతో ప్రగతి కొనసాగిస్తామని, అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమికి అధికారం అప్పగించాలని కోరారు. బీజేపీ మేనిఫెస్టో 'మహారాష్ట్ర వికాస్ కీ గ్యారంటీ'గా మారడం ఖాయమన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటే అర్థం డబుల్ స్పీడ్ డెవలప్‌మెంట్ అని వివరించారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

బడుగులను కాంగ్రెస్ ఎదగనివ్వలేదు

"దేశాన్ని పాలించడానికే జన్మించామని కాంగ్రెస్ రాజకుటుంబం భావిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలను కాంగ్రెస్ పైకి ఎదగనివ్వలేదు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే ఆ పార్టీకి చిరాకు పుడుతోంది. దళితులు, గిరిజనులు, బీసీలు అనుభవిస్తున్న ప్రత్యేక హక్కులను ప్రశ్నిస్తూ 1980వ దశకంలో రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రకటనలు ఇచ్చింది. ఆ పాత ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని వీటిని బట్టి అర్థం చేసుకోవచ్చు. సమాజాన్ని కులాల పేరిట ముక్కలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రమాదకరమైన ఆట ఆడుతోంది. ఒకవేళ గిరిజనులను కులాల వారీగా విడదీస్తే వారి గుర్తింపు, బలం కనుమరుగవుతాయి.

సీఎం సీటు కోసం పోటీ

విపక్ష మహా వికాస్ అఘాడీలో డ్రైవర్ సీటు కోసం అంతర్గత యుద్ధం కొనసాగుతోంది. అక్కడ జరుగుతున్న తొక్కిసలాటను మీరు చూడొచ్చు. కూటమి నేతలంతా ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్నారు. టగ్%-%ఆఫ్%-%వార్ నడుస్తోంది. ముఖ్యమంత్రి అభ్యర్థి పేర్లను ప్రకటించడంలో ఓ పార్టీ రోజంతా బిజీగా ఉంటోంది. కాంగ్రెస్ ప్రయ త్నాలను కొట్టిపారేయడంలో మరో పార్టీ బిజీగా గడుపుతోంది. పదవుల కోసం కొట్టుకొనే ఇలాంటి నాయకులు స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరా? మహారాష్ట్ర ప్రజలకు సుస్థిర ప్రభుత్వాన్ని అందించే సత్తా మహాయుతికి మాత్రమే ఉంది. అభివృద్ధి కొనసాగాలంటే స్థిరమైన ప్రభుత్వం ఉండాలి" అని ప్రధాని మోదీ తేల్చిచెప్పారు.

# మంత్రి నారా లోకేష్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

విధులు నిర్వహించాల్సిన పోలీసులు నలిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులపై మీద కేసులు నమోదు చేయకపోతే ప్రభుత్వం నుంచి ఒతిళ్లకు గురవుతున్నారని, మరోవైపు వైసీపీ రానున్న సమయంలో అధికారంలో వస్తే తమ పరిస్థితి ఏమిటని భయపడుతున్నారని అంబటి వెల్లడించారు. వైసీపీ సోషల్ మీడియాను అణిచివేసి టీడీపీకి ఉన్న సోషల్ మీడియాను రైజ్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏపీలో ఆశ్చర్యకరమైన సంఘటన చోటుచేసుకుంది. వైసీపీ సోషల్ మీడియా సైకోను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే..ఏపీ హోంమంత్రి అనిత పై అసభ్య పోస్టులు పెట్టిన వైసీపీ కార్యకర్తను మాజీ మంత్రి అంబటి రాంబాబు పోలీసులకు పట్టించారు. పల్నాడు జిల్లా నకరికల్లుకు చెందిన రాజశేఖర్ రెడ్డి గతంలో హోం మంత్రి అనితపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారు. దీనిపై నూజివీడులో కేసు నమోదు కావడంతో ఆయన కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో రాజశేఖర్ తమ ఆఫీస్‌లోనే ఉన్నాడని, దమ్ముంటే అరెస్ట్ చేయాలని అంబటి సవాల్ విసరడంతో పోలీసులు నేరుగా వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంట్లో వైకాపా సోషల్ మీడియా సైకోను పోలీసులు అరెస్ట్ చేశారు. హోంమంత్రి అనితపై పల్నాడు జిల్లా నకరికల్లుకు చెందిన కార్యకర్త రాజశేఖర్‌రెడ్డి సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టాడు. దీనిపై నూజివీడులో కేసు నమోదు చేసిన పోలీసులు.. రాజశేఖర్ కోసం గత కొన్ని రోజులుగా గాలిస్తున్నారు. నకరికల్లులో అతడి ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం అంబటి రాంబాబు స్పందిస్తూ రాజశేఖర్ తమ ఇంట్లోనే ఉన్నాడని..సంబంధిత ఆధారాలు ఉంటే అరెస్ట్ చేసుకోవచ్చన్నారు. దీంతో బుధవారం నూజివీడు పోలీసులు.. గుంటూరులో అంబటి ఇంటికి వెళ్లారు. ఫిర్యాదుకు సంబంధించిన ఆధారాలను చూపించి రాజశేఖర్‌ను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు.

# సైకోల అంతు చూసేందుకు పులివెందులలో వైఎస్ సునీత

తీవ్ర అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై పోలీస్ కేసు నమోదు చేయాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత నిర్ణయించుకున్నారు. ఆ క్రమంలో బుధవారం ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల్లో పోలీస్‌స్టేషన్‌కు ఆమె చేరుకున్నారు. వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి పీఏ వర్రా రవీందర్ రెడ్డితోపాటు పలువురిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయనున్నారు.

వర్రా రవీందర్‌పై గతంలోనే ఫిర్యాదు..

సోషల్ మీడియాలో వర్రా రవీందర్ రెడ్డి.. తనపై పెట్టిన పోస్టులపై గతంలోనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సునీతరెడ్డి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అయితే వైఎస్ సునీత చేసిన ఈ ఫిర్యాదుపై గతంలో సైబర్ క్రైమ్ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్న సంగతి అందరికీ తెలిసిందే. నాటి జగన్ ప్రభుత్వం సూచనల మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదనే ఓ వాదన సైతం నడిచింది.

వై ఎస్ అవినాష్ రెడ్డి పీఏనే..

మరోవైపు వర్రా రవీందర్ రెడ్డిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీసుల విచారణలో అతడు కీలక విషయాలను బహిర్గతం చేశాడు. వైఎస్ సునీత, వైఎస్ షర్మిల, వైఎస్ విజయలక్ష్మిలపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డి ద్వారా తనకు అందిన కంటెంట్‌నే తాను పోస్టు చేసినట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో అతడు తెలిపారు. ఈ నేపథ్యంలో పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేయాలని వైఎస్ సునీత నిర్ణయించారు.

రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు..

ఇంకోవైపు వర్రా రవీంద్రారెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. వైసీపీ సోషల్ మీడియాలో సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డి, సుమారెడ్డి కీలకమైన వ్యక్తులు అని వర్రా రవీందర్ రెడ్డి తెలిపారు. వైసీపీ సోషల్ మీడియా హెడ్‌గా సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు సజ్జల భార్గవరెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తాము మరింత విజృంభించినట్లు తెలిపారు. ఆ క్రమంలో టీవీ చానళ్లలో చర్చ కార్యక్రమాల్లో పాల్గొని.. అధికార వైసీపీకి వ్యతిరేకంగా మాట్లాడే వారిని తాము లక్ష్యంగా చేసుకున్నామన్నారు.

అఖండ భూమి

గురువారం 14-11-2024

# జి.జి.హెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కు ఈఎస్ఐ కార్డులు, బకాయి పిఎఫ్ లు చెల్లించాలి

### ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి లో పార్కింగ్ కు స్థలం కేటాయించాలి



**కాకినాడ జిల్లా :నవంబర్ 13 (అఖండ భూమి ):** కాకినాడ, నవంబర్,13: ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు కే రామయ్య అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. మోహన్ రావు, బి స్వామి బాబులు హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు తక్షణమే ఈఎస్ఐ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పిఎఫ్ పాత బకాయిలు , బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ కార్మికులకు జీవోలు ప్రకారంగా జీతాలు అమలు చేయాలని ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి రోజుకు 3 వేల వరకు పేషెంట్లు వైద్య చికిత్స కొరకు వస్తూ ఉంటారని, వారికి కనీసం బైక్ పార్క్ చేసుకునే స్థలం కరువైందని, రోడ్ల పై పార్కింగ్ చేస్తుంటే బైకులు దొంగలిస్తున్నారని, ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి ప్రత్యేక అధికారైన జిల్లా కలెక్టర్ గారు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని బైక్ పార్కింగ్ కు స్థలం ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నపించుకున్న పట్టించుకోలేదని, పార్కింగ్ స్థానం లేనందున సెక్యూరిటీ గార్డ్స్ దాడులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. ఆస్పత్రిలో పేషెంట్లు నిరుపేద కుటుంబాలు కలిగిన వారే అధికంగా వస్తుంటారని అటువంటి వారి దగ్గర ఆసుపత్రి ఆవరణంలో ఉన్న షాపుల్లో వస్తువులు అమ్మకపుదారులు నిలువు దోపిడీ చేస్తు అధిక ధరలు అమ్ముతున్నారని, అధికదారులు నియంత్రించాలని, వాటిపై పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు స్వామి బాబు, మోహన్ రావు గారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గా అనేక సమస్యలు పరిష్కరించిన ఘనత ఈ యూనియన్ కు ఉన్నదని, ఏ సమస్య వచ్చిన సామరస్యంగా పరిష్కరించుకుంటామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ లో ఉన్న పరికరాల విషయంపై సూపర్డెంట్ గారి దృష్టికి తీసుకెళ్లామని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్, జాన్ బాబు, మధు, శ్రీదేవి, రమణమ్మ, వెంకటేష్, భాగ్యలక్ష్మి, అప్పన్న, రాము, లోవ, పెంకె పద్మావతి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త కుటుంబానికి నగదు అందజేత



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కె విజయ కుమారి

**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మటం భీమవరం పంచాయతీ వాలు గూడెం గ్రామానికి చెందిన మినీ అంగన్వాడీ కార్యకర్త కొయ్యూరు మీటింగ్ కు వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి కె విజయ కుమారి పరామర్శించి మానవతా దృక్పథంతో కొంత నగదు అందించారు. బుధవారం వాలుగూడు గ్రామంలో కార్యకర్తకుటుంబాన్ని పరామర్శించి మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త కు రావలసిన బీమా నగదు కోసం కావలసిన డాక్యుమెంటులను తీసుకున్నామని తెలిపారు. అనంతరం మటం భీమవరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అక్కడే ఉన్న ఇద్దరు గర్భవతులకు సీమంతం నిర్వహించి టి హెచ్ ఆర్ ఇచ్చారు. అనంతరం చీడికోట, పోతవరం గ్రామాలను సందర్శించి గ్రామంలోఉన్న ముగ్గురు గర్భవతులు కూడా సీమంతాలు నిర్వహించి టేక్ హోమ్ బియ్యం అందజేయడం జరిగిందని తెలిపారు .ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిఓ విజయ్ కుమారి మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే చెడు అనర్థాల గురించి గ్రామస్తులకు వివరించారు . గంజాయి పండించడం , రవాణా చేయడం నేరమని అని తెలిపారు.అలాగే బాల్యవివాహాల చేయడం చట్టరీత్య నేరమని అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి అయినప్పుడే వివాహాలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు సెక్టార్ లీడర్లు అచ్చియమ్మ పూర్ణ చిన్న తల్లి సూపర్వైజర్లు మహాలక్ష్మి కొండమ్మ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




# ఇల్లు సమస్యలపై ఈ నెల 22న తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనలు

### సిపిఐ పార్టీ మండల కార్యదర్శి "ఇరవాడ దేముడు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని ఈ నెల 22న గ్రామ సచివాలయం వద్ద ఆందోళనలు చేపట్టనున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఇరవాడ దేముడు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయములో గ్రామాల్లో పేదలకు ఒకటిన్నర సెంట్లు పట్టణాల్లో ఒక చెట్టు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు ఆ ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడంతో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపెట్టలేదన్నారు ప్రభుత్వం ఇచ్చే సెంట్ ఉన్నారా సెంటు నివాసానికి ఏమాత్రం సరిపోవని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతర చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లిందని అన్నారు అంతేకాకుండా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలు పట్ల చూపలేదు అన్నారు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం 1,80,000 మాత్రమే ప్రకటించారని ఆ నిధులతో ఇంటి పునాదులే పూర్తి అవ్వదని పేదలు ఇంటి నిర్మాణం చేపట్టలేదు అన్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలు నిరుపియోగంగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో గండి చెట్లు చొప్పున ఇళ్ల స్థలాలు హామీ ఇచ్చారన్నారు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందన్నారు కానీ సిమెంటు ఇసుక కంకర ఇనుము వంటి సామాగ్రితరులు పెరిగిన రీత్యా ఐదు లక్షల కు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలన్నారు పేదల ఇల్లు నిర్మాణానికి సిమెంటు ఇసుక ఇనుము ఇటుకు ప్రభుత్వమే ఉచితంగా సర్ఫేర్ చేయాలన్నారు ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వము పట్టణాల్లో గ్రామాల్లో నిరుపయోగంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలని వైసీపీ ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేసిన లేవాట్లు మార్చి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాలు రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి రోడ్లు విద్యుత్తు త్రాగునీరు డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు దీనిలో భాగంగానే ఈ నెల 22న అన్ని గ్రామ సచివాలయం ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని అర్హులైన లబ్ధిదారులందరూ వ్యక్తిగతంగా అర్జీలను తీసుకురావాలని దేవుడు సూచించారు

## భారత స్వతంత్రోద్యమ పోరాటంలో పాల్గొని, దేశ తొలి ప్రధానమంత్రి అయ్యారు



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):**దేశ తొలి ప్రధానమంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన జవహర్ లాల్ నెహ్రూ నవంబర్ 14,1889 న అలహాబాద్ లో జన్మించారు. పండిట్ జీ గా, చాచా నెహ్రూగా ప్రసిద్ధి చెందిన ఈయన గాంధీ - నెహ్రూ కుటుంబంలో ప్రముఖుడు. దేశ ప్రధానిగా 17 సంవత్సరాలు పనిచేసారు. ఈయన వారసులు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ స్థానంలో ఉన్నారు. మే 27,1964న నెహ్రూ మరణించారు.

**బాల్యం:** నవంబర్ 14,1889న ఉత్తరప్రదేశ్లోని అలహాబాద్ లో మోతిలాల్ నెహ్రూ, స్వరూపరాణి దంపతులకు జన్మించిన జవహర్ లాల్ నెహ్రూ కాశ్మీర్కు చెందిన బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వారు.స్థానికంగా అలహాబాద్ లో అభ్యసించి న్యాయవాద విద్యకై ఇంగ్లాండ్ వెళ్లారు.స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత జాతీయ ఉద్యమంలో ప్రవేశించి మహాత్మాగాంధీకి సన్నిహితులయ్యారు.

## అపార్ ఐడి కోసం ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టకండి

**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. నవంబర్ 13.(అఖండ భూమి):** కేంద్ర ప్రభుత్వం అపార్ ఐడి పూర్తి చేయడానికి మార్చి 2025 వరకు గడువు ఇచ్చిందని అందువల్ల రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టవద్దని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆధార్ కార్డులో తప్పులు ఉన్నాయని వాటిని సత్వరంగా చేయాలంటే సమయం పడుతుందని వారు అన్నారు. అధికారులు ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టవద్దని, ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అలోచించి సమయం కేటాయించాలని ఉపాధ్యాయుల సంఘాలు కోరుతున్నాయి.

### బడుగువానిలంక గ్రామంలో

## ఉచిత మెగా వైద్య శిబిరం





**ఆలమూరు నవంబర్ 13 (అఖండ భూమి):** మండలంలోని బడుగువానిలంక గ్రామంలో కొత్తూరు రామాలయం వద్ద బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బూసి విద్యా ప్రసన్న ప్రారంభించారు. రాజమండ్రి డెల్టా హాస్పిటల్,గౌతమి నేత్రాలయ,రమా డెంటల్,మోహన్ దయాబెటిస్ వంటి ప్రైవేటు ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలను అందించారు. సుమారు 170 మంది రోగులు ఈ సేవలను ఉపయోగించుకున్నారు. ఉచితంగా మందులు, కళ్ళజోళ్ళు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్యసేవలు అందిస్తున్న ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ బృందాన్ని స్థానికులు అభినందించారు.కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ కే వర్ధన్, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ శృతి,పలువురు నేతలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మియాపూర్ లో కిడ్నాప్ చేసి పెద్దాపురంలో పరదేశమ్మ కాలనీలోని ఓ ఇంట్లో నిర్బంధించిన పదేళ్ల బాలికను కాపాడిన పెద్దాపురం పోలీసులు



**కాకినాడ జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** బాలికకు మాయమాటలు చెప్పి పెద్దాపురం తీసుకొచ్చి అద్దె ఇంట్లో నిర్బంధించిన కొత్త ఆనంద్ అనే యువకుడు. బాలిక, ఆనంద్ ఎక్కిన ఆటో డ్రైవర్ కు అనుమానం రావడంతో పెద్దాపురం పోలీసులకు సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్.ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో బాలికను నిర్బంధించిన ఇంటికి చేరుకుని ఇంటి తలుపులు బద్దలు కొట్టి బాలికను కాపాడిన పెద్దాపురం ఎస్ఐ మౌనిక కానిస్టేబుల్ బాలాజీ. ఘటన స్థలాన్ని చేరుకుని బాలిక నుండి వివరాలు సేకరించిన పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు. బాలికను ఆనంద్ ను స్టేషన్కు తరలించి విచారిస్తున్న పోలీసులు.

## మూడు బాటిళ్లు మాత్రమే విక్రయించాలి

### ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు



యర్రగొండపాలెం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్): మద్యం దుకాణాలలో ఒక వ్యక్తికి మూడు బాటిల్స్ మాత్రమే విక్రయించాలని, లేకుంటే చట్టపరంగా సంబంధిత లైసెన్సుదారునికి చర్యలు తప్పవని యర్రగొండపాలెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. యర్రగొండపాలెం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో యర్రగొండపాలెం మండలంలో 5, పుల్లలచెరువు మండలంలో 3, త్రిపురాంతకం మండలంలో 5 చొప్పున మొత్తం 13 మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ మంజూరు చేసిందని తెలిపారు. మద్యం షాపుల వద్ద, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించకూడదని హెచ్చరించారు. బెల్ట్ షాపు నిర్వహిస్తే మద్యం విక్రయించిన సంబంధిత లైసెన్దారులకు మొదటి విడతగా రూ. ఐదు లక్షలు జరిమానా ఉంటుందని, రెండవసారి పునరావత్తమైతే ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నాటు సారా తయారు చేసినా, విక్రయాలు జరిపినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతానికి మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించేందుకు పర్మిట్ రూములకు అనుమతులు లేవని చెప్పారు. మద్యం దుకాణాలు వద్ద ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన మద్యం బాటిల్ ధరల పట్టికను పరిశీలించి సంబంధించిన ధరలకే మద్యం బాటిళ్లు వినియోగదారుడు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. సారా రహిత సమాజమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. 21 ఏళ్లు లోపు వారికి మద్యం విక్రయించకూడదని హెచ్చరించారు.

## అటవీశాఖ రేంజ్ అధికారి మెరుపు దాడులు

### రోజ్ వుడ్ టేకు గన్నర కలప స్వాధీనం

### కొయ్యూరు అల్లూరి జిల్లా



**నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అక్రమంగా నిల్వ ఉంచిన విలువైన వివిధ రకాల కలప జాతుల దుంగలనుస్వాధీనం చేసుకున్నామని పెదవలస అటవీశాఖ రేంజ్ అధికారి శివరంజని తెలిపారు .బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ తమకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు మంగళవారం, బుధవారం రెండు రోజులు పాటు ఆకస్మికంగా తమ సిబ్బందితో మెరుపుదాడులు నిర్వహించామన్నారు ఈ దాడుల్లో కాకరపాడు గ్రామంలో కొప్పుశెట్టి లోవరాజు ఇంటి వద్ద మంగళవారం 16 రోజ్ వుడ్ దుంగలు స్వాధీనం చేసుకున్నామని. అదేవిధంగా బుధవారం కూడా దాడులు నిర్వహించడంతో 19 రోజువుడ్ ఐదు టేకు 20 గన్నర దుంగలును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అయితే మంగళవారం స్వాధీనం చేసుకున్న 26 రోజ్ గుడ్డ దుంగలు 1,31,000 విలువ ఉంటుందని, బుధవారం స్వాధీనం చేసుకుతెలిపారు. మంగళవారం స్వాధీనం చేసుకున్న దుంగలు విలువ 16 వేల రూపాయలు ఉంటుందని ఆమె తెలిపారు స్వాధీనం చేసుకున్న కల్పను చింతపల్లి కలప డిపోకు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నామని అటవీ రేంజ్ అధికారి శివరంజని తెలిపారు. ఈ దాడుల్లో సెక్షన్ ఆఫీసర్ నూకరాజు గార్డ్ రమణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామాల్లో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ సర్వే

### భూ రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ అప్పన్న



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఎంపిక చేసిన 25 గ్రామాల్లో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ సర్వే నిర్వహించడం జరుగుతుందని భూ రీసర్వే డిప్యూటీ తాసిల్దార్ అప్పన్న అన్నారు. బుధవారం అంతడ పంచాయతీ ఎద్దు మామిడి సింగ ధార, నల్గొండ పంచాయతీ కొప్పుకొండ, బంగారంపేట పంచాయతీ పరదేశిపాకుల గ్రామాల్లో భూరీ సర్వే నిర్వహించడం జరిగిందని డిప్యూటీ తాసిల్దార్ అప్పన్న తెలిపారు. ఈ రీ సర్వే ఈ నెల 12 నుండి డిసెంబర్ 11 వరకు నిర్వహిస్తామన్నారు. మొదటి విడతగా మండలంలో 23 గ్రామాల్లో రీ సర్వే జరిగిందని, మరో 25 గ్రామాలను ఎంపిక చేసి వీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మూర్తి రైతులు పాల్గొన్నారు

## అసెంబ్లీలో ఎమ్మెల్యే కోళ్ల గిరిజనుల సమస్యలను ప్రస్తావించడం హర్షనీయం


### మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి.



**వేపాడ, నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఏపీ అసెంబ్లీలో జరుగుతున్న సమావేశాల్లో ఎస్.కోట నియోజకవర్గంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రస్తావించడం హర్షనీయమని వేపాడ మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి బుధవారం అన్నారు. గిరిజనుల పట్ల, వారి సమస్యల పట్ల, పరిష్కారానికి ఆమె చూపిస్తున్న చొరవ ఎమ్మెల్యే పరిపాలన దక్షత కు నిదర్శనమని ఆమె కొనియాడారు. అదేవిధంగా మండలం లో గదబవలస గ్రామ గిరిజన ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి తారు రోడ్డు నిర్మాణానికి 2.65 కోట్లు నిధులు మంజూరు చేయడంలో ఆమె కృషి ఎనలేనిదని అన్నారు. ఎమ్మెల్యే లలిత కుమారి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం పట్ల కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో మండలంలో గిరిజనులు దగాపడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వంలో పూర్తిగా మోసపోయిన గిరిజనుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లలిత కుమారి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే లలిత కుమారి కి తన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని

### పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు



**వేపాడ నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన శివారు బక్కు నాయుడుపేటలో గల ఆదర్శ పాఠశాల విద్యార్థిని స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో అండర్ -19 వాలీబాల్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు ఒక పర్యటనలో తెలిపారు.ఈ మేరకు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఎంఈసి) గ్రూపు చదువుతున్న విద్యార్థిని సింగంపల్లి హేమశ్రీ విజయవాడలో ఈనెల 9,10,11,తేదీలలో సిద్ధార్థ ఆర్ట్స్ మరియు సైన్స్ కాలేజీలలో నిర్వహించిన స్కూలు ఫెడరేషన్ అండర్ -19 వాలీబాల్ పోటీలలో విజయనగరం జిల్లా జట్టులో ఆడి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని ప్రిన్సిపల్ ఈశ్వరరావు తెలిపారు.క్రీడా ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ వ్యాయామ ఉపాధ్యాయుడు రమణ,పాఠశాల సిబ్బంది అభినందించి కన్న తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

అఖండ భూమి

గురువారం 14-11-2024

## దేవాదాయశాఖ ప్రిన్సిపల్
# సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే కోళ్ళ



**వేపాడ నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సత్యనారాయణను బుధవారం విజయవాడలో గల తన కార్యాలయంలో శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ అప్పల రాంప్రసాద్,లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని దేవాదాయ శాఖకి సంబంధించిన పలు దేవాలయాల అభివృద్ధి,వాటి సమస్యలు పరిష్కారాల గురించి చర్చించారు.ఈ మేరకు ఈ సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కోళ్ళ రవికుమారి తెలిపారు.

# పోలింగ్ కేంద్రం పరిశీలన

*తహశీల్దార్ జె. రాములమ్మ.*



**వేపాడ నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంను తహసిల్దార్ జె. రాములమ్మ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ముగిసిందన్నారు. తదుపరి ఎన్నికల అధికారుల సూచనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా ఈ మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల సర్వేయర్ కుమార్ విఆర్ఓ జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకోండి

*జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు.*





**ఆలమూరు నవంబర్ 13 (అఖండ భూమి):** ప్రభుత్వం రైతుల కొరకు ఏర్పాటు చేసిన పథకాలను సద్వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఓలేటి బోసుబాబు తెలిపారు. ఆలమూరు మండలం సంధిపూడిలో ఆలమూరు ఏడిఏ కాకి నాగేశ్వరరావు, ఆలమూరు మండల ఏవో ఎస్ లక్ష్మీ లావణ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయశాఖ అధికారి బోసుబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించిన పథకాలు, రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి కనీసం మద్దతు ధరను తెలియజేసి, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సంధిపూడి, పినపళ్ళ గ్రామాలలో ధాన్యం రాశులను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జల వనరుల శాఖ స్థలంలో బంకుల ఆక్రమణ

**చోద్యం చూస్తున్న ఎన్ఎస్పి అధికారులు**

**తమకు ఎదురేముందంటున్న ఆక్రమ దుకాణదారులు**





**త్రిపురాంతకం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆక్రమణతో దుకాణాదారులపై గతంలో సహచట్ట దరఖాస్తుతో ఫిర్యాదులు చిన్నపాటి నోటీసులతో చేతులు దులుపుకుంటున్న జల వనరుల శాఖ అధికారులు త్రిపురాంతకంలో గత కొన్నేళ్లుగా స్థానిక రాజశేఖర్ రెడ్డి విగ్రహం వెనుకాల నుండి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోవు రోడ్డు కు ఇరువైపులా రేకుల షెడ్లు బంకులను ఏర్పాటు చేసి ఆన్లైన్ సెంటర్లను నడుపుతూ అదేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్న ఆ శాఖ అధికారులకు ఏమాత్రం చలనం లేనట్లుగా వ్యవహరించడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని ప్రజలు చెప్పుకుంటున్నారు గతంలో మండలంలోని కొందరు వ్యక్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ఉన్నతాధికారుల నుండిఫిర్యాదులు అందుకున్న స్థానిక జల వనరుల శాఖ అధికారులు పూతా మంత్రంగా మండల తాసిల్దార్ కు లేఖలు సమర్పించాము సమస్యను మండల తాసిల్దారు మాత్రమే చూడాల్సింది తాము మాత్రం నోటీసులను కూడా బంకులకు అంటించి తమ పని అయిపోయిందంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప బంకులను తొలగించి జలవనుల శాఖ స్థలాన్ని కాపాడుకోవడంలో స్థానిక ఆశాకు అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప అటువైపు వారు దృష్టి సారించకపోవడంపై ప్రజలలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా జలవనరుల శాఖ ఉన్నతాధికారులు అక్రమ బంకులు దుకాణాలపై దృష్టి సారించి ఆ యొక్క అక్రమంగా వెలసిన వ్యాపార దుకాణాలు ఆన్లైన్ సెంటర్ బంకులను తొలగించి ఆ శాఖ స్థలాన్ని కాపాడుకోవాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు

## ఘనంగా వీరబ్రహ్మేంద్రా స్వామి జయంతి





**నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని య క్కలి వారి వీధిలో శ్రీ జగద్గురు మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 416వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఇమ్మడిశెట్టి రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు మత్తలూరి మల్లికార్జున చారి మాట్లాడుతు మా ఆరాధ్యదైవం పోతూలూరి బ్రహ్మేంద్ర స్వామి చెప్పినట్లు ప్రస్తుత కాలంలో జరుగుతున్న సంఘటనలు అందరికి అర్థమవుతుందని తెలిపారు.బ్రహ్మం గారి కాలజ్ఞానం నిజమని ఆ దిశగా ఆయనను కీర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పం, కంచర్ల సత్యనారాయణ గౌడ్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ జమ్మోజు వెంకటేశ్వర చారి లింగాల భవాని శంకర్ జమ్మాజు సుబ్రమణ్యం బీసీ నాయకులు గజ్జ వెంకటేశ్వర గౌడ్, లింగాల సత్యనారాయణ చారి, అడుసుమల రామచంద్రరావు, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధి కొరకు
# ప్రజా ప్రతినిధులకు శిక్షణ తరగతులు






**అనకాపల్లి జిల్లా నాతవరం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పంచాయితీల అభివృద్ధి కొరకు బుధవారం నాతవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ప్రజా ప్రతినిధులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా ఏవో పార్థసారథి మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీల అభివృద్ధి కొరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఆన్ ది ప్రెషర్ రేషన్ ఆఫ్ గ్రామపంచాయతీ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వము మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుందని ఇప్పటికే సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు మధుములకు పనులు జరుగుతున్నాయని గ్రామాలకు అవసరమైన అంగన్వాడి బిల్డింగులు ప్రభుత్వ బిల్డింగులు గతంలో ప్రభుత్వం నిర్మించిన బిల్డింగులకు రిపేర్ వర్క్ త్రాగునీరు వాటర్ ట్యాంక్ రిపేర్లు చేసుకొనుటకు ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు ఎంపీపీ సాగిన లక్షణామూర్తి మాట్లాడుతూ ప్రస్తుతము ప్రజా ప్రతినిధులుగా ఉన్న సర్పంచులకు ఎంపీటీసీలకు సమాచారము అధికారులు చెప్పక పోవడం బాధాకరంగా ఉందని గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఈ వార్డు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికలు అందర్నీ ఆరోగ్యవంతులుగా తయారు చేయాలి



**ఎస్ రాయవరం మండలం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తిమ్మాపురం-వన్ గ్రామంలో కేజీబీవీ గర్ల్స్ స్కూల్లో 258 ఆడపిల్లలు చదువుకున్న కిషోర్ బాలికలు వాళ్లందరికీ డాక్టర్ రాజేశ్వరి మరియు డాక్టర్ జయలక్ష్మి గైనకాలజిస్ట్ వారి ఆధ్వర్యంలో కిషోర్ బాలికలు అందరికీ నెలసరి సమస్యలు ( మోనోపాజ్), వైట్ డిస్చార్జ్ సమస్యలు (పరిశుభ్రత గురించి), ఆడపిల్లలందరూ సానిటరీ న్యాప్కిన్స్ ఏ విధంగా వాడాలి అనేదాని గురించి వివరిస్తూ ఆడపిల్లలు అందరూ కూడా జాగ్రత్తగా ఉండాలని అలాగే గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి గైనకాలజిస్ట్ డాక్టర్ జయలక్ష్మి పిల్లలందరికీ అవగాహన కల్పించారు.అలాగే బ్రెస్ట్ క్యాన్సర్,గర్భసంచి క్యాన్సర్, గురించి అవగాహన కల్పించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే దాని గురించి పిల్లలందరికీ డెమోన్స్ట్రేషన్ మరియు ఎవర్నెస్ ఆడపిల్లలు అందరికీ పరిపూర్ణంగా అవగాహన సదస్సు విజయవంతం చేయడం జరిగింది. డాక్టర్ రాజేశ్వరి మరియు డాక్టర్ జయలక్ష్మి గైనకాలజిస్ట్ ఇద్దరూ సంయుక్తంగా కలిసి మీడియాతో మాట్లాడుతూ ఆడపిల్లలు అందరూ ప్రతినెలా నెలసర్లు (మోనోపోజ్) రక్తస్రావం జరుగుతూ ఉంటుంది, దానివల్ల హెచ్ బి లెవెల్స్ తగ్గుతూ ఉంటాయి అలా తగ్గిన ఆడపిల్లలో నీరసించుపోవడం, చదువు మీద ఏకగ్రత చేయకపోవడం, కాళ్లు చేతులు పీకడం, మతిమరుపు, ఆవేశం ఎగ ఊపిరి రావడం, అలాగే ఆటపాటలు పట్ల శ్రద్ధ లేకపోవడం, గేమ్స్ గ్రిక్స్ వంటి ఆటలు ఆడటానికి శక్తి లేకపోవుట ఇటువంటి సమస్యలతో ఎక్కువమంది ఆడపిల్లలు బాధపడుతూ ఉంటారు. అటువంటి ఆడపిల్లలందరిని గుర్తించి స్పెషల్ గా కేర్ తీసుకుని వారికి ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ నెలలో నాలుగు సార్లు అంటే ప్రతి లక్ష్మివార%శీ% నాడు (వారానికి ఒక్కసారి) క్రమేపి ఇవ్వడం జరుగుతుంది. ఈ టాబ్లెట్స్ వాడడం వల్ల పిల్లలు అందరికీ కూడా రక్తం సమృద్ధిగా చేరుతుంది మరియు రక్తహీనత నుండి బయటపడటానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి తాదఅనుగుణంగా పిల్లలకు ఈ ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ క్రమం తప్పకుండా ఇవ్వవలసిందిగా కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి ని సూచించడం జరిగింది. అలాగే పెనుగోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జమయమ్మ మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలందరూ కూడా ప్రతిరోజు శుభ్రంగా రెండు పూటల స్థానం చేయాలని అలాగే మనం వేసుకునే బట్టలు కూడా రోజు విడిచి రోజు మార్చుకోవాలి అని, ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత శుభ్రత పాటించాలని, భోజనం కు ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని, అలాగే మనం త్రాగే నీరు మార్గ కాచి చల్లార్చిన తర్వాత పిల్లలందరికీ ఇవ్వవలసిందిగ స్కూలు ప్రిన్సిపల్ గారిని కోరడం జరిగింది. అలాగే ముఖ్యంగా పిల్లలు అందరూ హాస్టల్లో ఉంటారు కాబట్టి చాలామంది పిల్లలకు స్కిన్ ఎలర్జీ సమస్యలు ఎక్కువగా ఉంటాయి, అటువంటి ఆడపిల్లలు ఎవరైనా ఉంటే గనుక పెనుగోల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చి వైద్యధికారి వద్ద చూపించవలసిందిగా కోరారు.అలాగే హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు ఎన్ దేవరాజు ఆరోగ్య సిబ్బందిఎం ఎల్ హెచ్ మిభవాని, హెల్త్ సెక్రటరీ-చినతల్లి, ఆశ కార్యకర్తలు పి.భీమాభాయ్, టి సన్యాసమ్మ, టి ఈశ్వరమ్మ, స్కూల్లో ఉన్నటువంటి టీచర్లు, కేజీబీవీ స్కూల్ హెల్త్ మేడం దేవి తదితరులు పాల్గొన్నారు

# సౌత్ ఇండియా మొత్తానికి "భారత్ శ్రీ అవార్డు"




**అందుకున్న డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ అభినందనలు వెల్లువ**

**అనకాపల్లి జిల్లా ఎస్ . రాయవరం మండలం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ను ఎన్నో అవార్డులు వరించాయి అందులో మధర్ థెరిస్సా సేవ రత్న స్టేట్ అవార్డు, ఆంధ్ర రత్న స్టేట్ అవార్డు,డాక్టరేట్ అవార్డు అందుకొని ఇప్పుడు భారత్ ప్రధాని మంత్రి శ్రీ నరేంద్ర మోడీ కల "వికసిత భారత్..2024" లో భాగంగా"భారత్ శ్రీ" జాతీయ అవార్డు ను దేశ రాజధాని న్యూఢిల్లీ నడిబొడ్డున వున్న కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్ హాలులో నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అవార్డు అందుకొని అనకాపల్లి విచ్చేసిన డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ను డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.వీర జ్యోతి ,జిల్లా మలేరియా అధికారి కె.వరహాలు దొర మరియు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి పి.జె.ఎం.అర్.పి.నాయుడు ,అభినందనలు తెలిపారు. అలాగే ఇలాంటి ఉన్నత శిఖరాలు ఇంకా ఎన్నో అధిరోహించాలని మీరు ఆయురారోగ్యాలతో వుంటూ ప్రజలందరినీ ఇలాగే ఆరోగ్యం పట్ల చైతన్య వంతులుగా తీర్చి దిద్దాలని ఆశ్వీరాధించారు , వీరితో పాటు సర్వసిద్ధి పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్ ఎస్ వి శక్తి ప్రియ మరియు డాక్టర్ ఎన్ వాసంతి అలాగే ఇంతకు ముందు విధులు నిర్వహించిన శ్రీరాంపురం పి.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పి.కావ్య ,డాక్టర్ వై.తులసి నవీన సంయుక్తంగా అభినందనలు తెలిపారు. అలాగే మా పి.హెచ్.సీ లు పరిధి లో డాక్టర్ ప్రసాద్ విధులు నిర్వహించటం ఈ ప్రాంత ప్రజలకు భగవంతుడు ప్రసాదించిన ఒక వరం అని వారు తెలిపారు.ముఖ్యంగా వైద్య ఆరోగ్య సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని జాతీయ ,అంతర్జాతీయ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అర్థమయ్యేలా సులభ రీతిలో చెప్పి ప్రజల్ని చైతన్య వంతులగా చేయటానికి చేసిన కృషికి గుర్తింపుగా సౌత్ ఇండియా మొత్తానికి వైద్య ఆరోగ్యశాఖ విభాగానికి ఎంపిక చేసిన ఏకైక వ్యక్తి గాడాక్టర్. పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ను భారత్ శ్రీ జాతీయ అవార్డు ను 10 తేదీన న్యూ ఢిల్లీ లో వికసిత భారత్ లో భాగంగా కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్ హాలులో హర్యానా కు చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అందుకోవటం మాకు చాలా గర్వకారణం అని వారు అభినందనలు తెలిపారు. అలాగే సర్వసిద్ధి ,శ్రీరంపురం పి.హెచ్.సీ ఆరోగ్య విస్తరణ అధికారులు టి.నాగేశ్వరరావు,అర్.జె బాలాజీ సింగ్ ,హెల్త్ సూపర్వైజర్ లు ఎస్.ఎస్.వి.ప్రకాష్ ,డి.సూర్యనారాయణ ,హెల్త్ విజిటర్ లు వై .సూర్యకుమారి , ఎస్.రాజ్య లక్ష్మి , సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ ,ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు యూనియన్లు, జిల్లా మలేరియా విభాగం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ సెక్రటరీ లు,ఇతర ఆసుపత్రి సిబ్బంది, ఇతర శాఖల అధికారులు,గ్రామ,మండల స్థాయి నాయకులు,ఇతర నాయకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ మీడియా తో ముచ్చటిస్తూ ప్రతి ఒక్కరు ప్రస్తుతం వున్న వ్యాధులు మాత్రమే కాక కొత్త కొత్త వ్యాధులు బారిన మనం పడకుండా ఉండేందుకు సక్రమంగా లేని ఆహారపు అలవాట్లు,సమయపాలన ,మానసిక ఒత్తిడి, పొగాకు ఉత్పత్తులు వాడకం నకు దూరంగా వుంటే అందరూ ఆయుష్షు పెంచుకొనే అవకాశం మన చేతిలోనే వుంది అనే అంశంలపై శ్రద్ధ చూపడం వల్ల ఆరోగ్యం గా ఉండవచ్చునని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ "భారత్ శ్రీ" జాతీయ అవార్డు నాపై ఇంకా నా వృత్తి పట్ల బాధ్యతను మరింత పెంచిందని వారు మీడియాతో ముచ్చటించిన సందర్భంలో పై విషయాలు తెలిపారుఇటువంటి అవార్డు లు రావటానికి ముఖ్య కారణం మా సిబ్బంది సహకారం, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారం ప్రజల్లో ఆరోగ్యం పట్ల చైతన్యవంతులుగా చేయుట కోసం మీవంతు కృషి మరువలేనిదని అలాగే ప్రజలు కూడా వారి ఆరోగ్యం పట్ల అవగాహన మెరుగుపరుచు కోవటానికి మీరు ప్రచురించిన లేక ప్రసారం చేసిన విషయాలను ప్రజలు గ్రహించి అవి పాటిస్తే వారితో పాటు వారి కుటుంబం, ఈ సమాజం ,ఈ దేశం లో అందరూ ఆరోగ్యంగా ఉంటారని వారు మీడియా కు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పోస్టల్ ఎకౌంటు కలిగి ఉండాలి




**త్రిపురాంతకం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు,ఏపి పోస్టల్ సర్కిల్ వారు ఈ నెల అనగా నవంబర్ 15వ తేదీ వరకు ఎన్ పి సి ఐ లింక్ లేదా ఆధార్ ద్వారా పోస్టల్ అకౌంట్ ఓపెనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ప్రతి గ్రామ మరియు పట్టణాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహింస్తున్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి సమాన్ నిధి అమ్మ వడి, తల్లికి వందనం, 18సం? రాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి పదకం, నిరుద్యోగులకు అందించే నిరుద్యోగ భ్రతి, మరియు ప్రభుత్వం నుంచి అందించే లిడైరెక్ట్ బెన్ఫిట్ ట్రాన్స్ఫర్ మొదలగు అన్నింటికీ ఒకేఒక్క అకౌంట్ పోస్టల్ అకౌంట్. ఈ అకౌంట్ ఓపెనింగ్ కోసం ఆధార్ నంబర్ మరియు మొబైల్ నంబర్ ఉంటే చాలు, 2 నిమిషాలలో అకౌంట్ ఓపెనింగ్ అవుతుంది. కనుక రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సేవలను అందరూ వినియోగించుకోవాలసిందిగా దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబెర అనూష గ్రామ ప్రజలను కోరడం జరిగింది%ొ

## రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన కిడారి



**అల్లూరి జిల్లా, దుంబ్రిగుడ నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి. సంధ్యారాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని జిసీసీ చైర్మన్ కిడారి. శ్రవణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతిలో నేతలను కలిసి తమకు అప్పగించిన బాధ్యతను సామర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. జిసీసీని ప్రగతి పథంలో నడిపిస్తానని, గిరిజనులకు మరింత అండగా ఉంటానని,గిరిజనులు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## హెచ్.ఐ.వి . పై అవగాహన



**ఎలమంచిలి మండలం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మీకు తెలుసా న ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్ . గోవిందరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు టి.బి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు డిసెంబర్ 1 వరకు నాకో నేత్రత్వం లో మీకు తెలుసా జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ .ఇ. సి. క్యాంపెయిన్ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జనాభా లో హెచ్. ఐ.వి. మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అందించడం మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, కలర్ వంటి, వ్యాధులు పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎలమంచిలి మండలం రేగుపాలెం గ్రామంలో, హై స్కూల్ హెడ్ మాస్టర్ స్కూల్ స్టాఫ్ లింక్ వర్కర్ షేక్.నసీమా,యస్.భవని మొదలగు వారు పాల్గొనడం జరిగింది.







## ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహణ

**నర్సీపట్నం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):**

నర్సీపట్నంలో స్థానికంగా మూడో వార్డులో గల ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమం చేశామన్నట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెన్నయ్య తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు కార్యక్రమం నిర్వహణ గా చేయడం జరిగిందన్నారు. అయితే ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఎంతో చురుకుగా ఉత్సాహవంతంగా పాల్గొన్నారు అని అన్నారు. అలాగే నవంబర్ 14 బాలల దినోత్సవం రోజు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షతగా బహుమతి ప్రధానం కార్యక్రమం ఉంటుందన్నట్లుగా తెలిపారు. అంతేకాకుండా బాలల దినోత్సవం రోజున పాఠశాల నందు విద్యార్థుల తల్లిదండ్రుల సైతం పాఠశాలలో నిర్వహించు కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పలు వేషధారణ కార్యక్రమాలు వంటివి కూడా ఉంటాయన్నట్లుగా తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెన్నయ్య,ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, మరియు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు అన్నట్లుగా తెలియపరచడం జరిగింది.

# 71 అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయండి

### వికసిత్ భారత్ నిర్మాణ్ లో సహకార సంఘాల పాత్ర
### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల, నవంబర్ 13 (అఖండ భూమి) :**వికసిత్ భారత నిర్మాణ్ లో భాగంగా జిల్లాలో 71 వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకార శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఛాంబర్ లో అఖిలభారత సహకార వారోత్సవాల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, డ్వామా పిడి జనార్దన్ రెడ్డి, ఇతర సహకార శాఖ అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మెరుగైన వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా వివిధ రంగాలలో సహకార రంగాల అభివృద్ధి, సంఘాల విజయ గాధలను తెలియపరిచే లక్ష్యంతో సహకార వారోత్సవాలను ఈనెల 14 నుండి 20 తేది వరకు నిర్వహిస్తూ విజయవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించుకొని భవిష్యత్తుకు కావలసిన ప్రణాళికలను తయారుచేసి అమలు పరచడం, సహకార వ్యవస్థలో జరిగే మార్పులను, నూతన చట్టాలను సభ్యులకు తెలియజేస్తూ ప్రజలలో సహకార, ఉద్యమం పట్ల నమ్మకాన్ని, ఆసక్తిని కలగజేయడం సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ నెల 14 వ తేది సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం, 15వ తేదీ సహకార రంగం నందు నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన...16వ తేదీ వ్యవస్థాపక, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించడంలో సహకార సంఘాల పాత్ర...17వ తేదీ సహకార సంస్థలను వ్యాపార అభివృద్ధి స్థలంగా మార్చడం, 18వ తేదీ సహకార సంఘాల మధ్య సహకారం పెంపొందించడం, 19వ తేదీ మహిళ, యువత, బలహీన వర్గాల సహకార రంగం... 20వ తేదీ సుస్థిర అభివృద్ధి సాధించుటకు మరియు ప్రపంచ ఆవిష్కరణ దిశగా తీసుకువెళ్లడంలో సహకార సంఘాల పాత్ర... తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఆదివాసీ ఎమ్మెల్యేలుగా శాసన సభలోకి వెళ్ళండి

### భారత్ ఆదివాసీ పార్టీ "మెట్టడం రాజబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లాలోఅరకు, పాడేరు ఎమ్మెల్యేలు ఆదివాసీ ఎమ్మెల్యేలుగా శాసనసభలోకి వెళ్ళండని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు సూచించారు. చట్టసభలలో పాలక పక్షం,ప్రతిపక్షం రెండుంటాయని,కానీ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మాత్రం పాలక పక్షం,అధికారపక్షమే తప్పా ప్రతిపక్షం లేదు.మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన,బీజేపీ కూటమిగా పోటీ చేసి వైయస్సార్ కాంగ్రెసు పార్టీని సాంకేతికంగా ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేసేసాయి,కానీ ప్రతిపక్షం ప్రజల పక్షం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హెూదా లేదని ప్రజల పక్షాన నిలబడి మాట్లాడడానికి అవకాశం లేదనడానికి వీలు లేదని,శాసన సభలో ప్రతిపక్ష హెూదా లేక పోయినా ప్రజల పక్షాన నిలబడి మాట్లాడడానికి అవకాశం ఉందని,కానీ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా,తనతో పాటు మిగతా పదిమంది శాసన సభ్యులను అసెంబ్లీలోకి వెళ్ళనివ్వక పోవడం దారుణమని,ఆ పదిమందిలో పాడేరు,అరకు ఆదివాసీ శాసన సభ్యులు ఉండటంతో ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుందని,ప్రపంచంలో ఎన్ని సమస్యలు ఉన్నాయో అన్ని సమస్యలు ఇక్కడి ఆదివాసీలకు ఉన్నాయని,అధికార కూటమిలో ఉన్న ఐదుగురు శాసన సభ్యులు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రాలేరని,ఒక వేళ తీసుకొస్తే వారి మీద పార్టీ పరంగా చర్యలు తీసుకుంటారని వారు నోరు మెదపరని,ఆ విధంగా వారు మాట్లాడరు, అసెంబ్లీలోకి వెళ్ళనివ్వకుండా జగన్ మోహన్ రెడ్డి ఈ ఇద్దరిని మాట్లాడడానికి అవకాశం లేకుండా ఆదివాసీ గొంతుకల్ని నొక్కుతున్నారని,ఈ శాసనసభ సమావేశాలు కూడా ఆదివాసీలకు నిరుత్సాహాన్ని మిగిలిస్తుందని,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పాడేరు,అరకు శాసన సభ్యులకు సభలో మాట్లాడడానికి విస్తృతమైనా అవకాశం ఉందని,ఒకవేళ శాసనసభలో అధికార పక్షం అడ్డుకొంటే,శాసన సభ ప్రాంగణంలో గల మీడియా పాయింట్ వద్ద ఆదివాసీ సమస్యలను ఏకరువు పెట్టవచ్చు,కానీ శాసనసభకే వెళ్లకపోతే ఆ అవకాశం లేదు కదా,అధికార హెూదా కానీ ,ప్రతిపక్ష హెూదా కానీ రాలేదని జగన్ మోహన్ రెడ్డి శాసనసభకు వెళ్ళక పోవచ్చు,కానీ మత్స్యరాస విశ్వేశ్వరరాజు,రేగం మత్స్య లింగం లకు పాడేరు,అరకు శాసనసభ్యుల హెూదాను ఇక్కడి ప్రజలు ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ టిక్కెట్ ఇచ్చారని ఆయన మాటకు జవదాటం లేదు.ఇక్కడ ప్రజలు ఓట్లు వేయించుకొని ఎమ్మెల్యేలు అయ్యారే,వారికి ఏమిచ్చి రుణం తీసుకుంటారని ప్రశ్నించారు.మీలాగే చాలా మంది శాసనసభ్యులు అవ్వాలని కోరుకొన్నారు,కానీ మీకు మాత్రమే ఆ అవకాశం,ఆ హెూదా దక్కింది.ఆ హెూదాను ఉపయోగించకొనకపోతే భవిష్యత్తులో ఆ అవకాశం రాదు.భారత్ ఆదివాసీ పార్టీకి చెందిన ఏకైక ఎంపీ రాజ్ కుమార్ రోత్ పార్లమెంటులో ఆదివాసీ సింహాలా గర్జించినా దృశ్యాలు సోషల్ మీడియాలో చాలా మంది చూస్తున్నారు,అలాగే రాజస్థాన్ లో ముగ్గురు శాసనసభ్యులు,మధ్యప్రదేశ్ లో ఒక శాసన సభ్యుడు అయినప్పటికీ అక్కడి శాసనసభలలో దూసుకొనిపోతున్నారని,అలాగే ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలోకి ఆదివాసీ సభ్యులుగా వెళ్ళండని పాడేరు, అరకు ఎమ్మెల్యేలైన విశ్వేశ్వరరాజు, మత్స్యలింగంలకు సూచించారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన



**ఎస్ రాయవరం మండలం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలో బుధవారం నాడు నిర్వహించిన మండల కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పట్ల మండల స్థాయి అధికారులతో సచివాలయం సిబ్బంది అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమాని ఉద్దేశించి ఎం పి డి ఓ సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ప్రాముఖ్యత చేపట్టవలసిన అంశాలను చట్టంలో గల వివిధ సెక్షన్ల గురించి వివరించడం జరిగింది. ఈ చట్టం పట్ల అవగాహన పెంచుకుని సిబ్బంది మరింత మెరుగ్గా చట్టం అమల పరచేలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు ఇరిగేషన్ డియి రాజేంద్ర కుమార్ , అనురాధ , జేఈ సురేష్ జ్యోతి బాబు , మరియు ఇతర సిబ్బంది మండల తాసిల్దార్ రమేష్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి డి సౌజన్య, పాల్గొన్నారు

# 8 క్వార్టర్ లు మద్యం స్వాదీనం



ఎస్సై చౌడయ్య

**ఎర్రగొండపాలెం నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల ప్రజలకు తెలియజేయడం ఏమనగా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్మిన ఒక వక్తి పై కేసు నమోదు చేసి అతనివద్ద నుండి 8 క్వార్టర్ లు మద్యంను స్వాదీనం చేసుకొని అతనిని అదుపులోనికి తీసుకోవడమైనది. ఇంకా మండలం లో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మే వారు ఉంటె ప్రజలు సహకరించి పోలీస్ వారికీ తెలియజేయవలసిందిగా కోరడమైనది, ఎర్రగొండపాలెం పోలీస్ శాఖ.

### గ్రామ పెద్ద మండ్యాగురు కొండప్ప
# అనారోగ్యం తో తుది శ్వాస విడిచారు



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. నవంబర్. 13.(అఖండ భూమి):** మండల కేంద్రమైన డుంబ్రిగుడలో గ్రామ పెద్ద, దైవ భక్తుడు మండ్యాగురు కొండప్ప గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ప్రభు నందు నిద్రించారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడ గ్రామ ఉద్యోగులు ఐక్య వేదిక సంఘం వారు కొండప్ప కుటుంబాన్ని ఓదార్చి, ధైర్య పరచి వారు దాచిన నిధి నుండి వారి కుమారుడికి రూ. 2000/- రూపాయలు చిన్న ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే చర్చి తరుపున పాస్టర్ కుడా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

# మూడు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు దాడి

### 33 మద్యం బాటిల్స్ స్వాధీనం, ముగ్గురిపై కేసు నమోదు.





**ఆలమూరు నవంబర్ 13 (అఖండ భూమి):** ఆలమూరు మండలంలో అనధికారికంగా నిర్వహిస్తున్న మూడు బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 33 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అమలాపురం ఏఈఎస్ అమర్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన దాడుల్లో ఆలమూరు మండలం చెముడు లంక గ్రామంలో నాగిరెడ్డి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై దాడి చేసి 18 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఆలమూరు ఎక్సైజ్ సీఐ ఐడి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే బడుగువానిలంక గ్రామంలో బోడపాటి పెంటయ్య నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై దాడి చేసి ఎనిమిది మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆలమూరు ఎక్సైజ్ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తూరు సెంటర్ వద్ద వీరభద్రరావు దగ్గర నుంచి ఏడు మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. మండపేట మండలం చిన్న ద్వారపూడిలో నాటు సారా బట్టి నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు దాడి చేసి 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఈ కేసులో కాంద్రేగుల శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

# ప్రజా ప్రతినిధులకు జి పి డి పి పై శిక్షణ

### , ఎంపి డిఓ "ఎస్ కె వి ప్రసాద్"



**నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీలు అభివృద్ధి ప్రణాళికలను ముందుగానే రూపొందించుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఎస్ కే వి ప్రసాద్ అన్నారు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎంపీపీ బడుగు రమేష్ అధ్యక్షతన ప్రజాప్రతినిధులైన జడ్పిటిసి ఎంపీపీ లకు సర్పంచులకు ఎంపీటీసీలకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపీ) నిధులపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఉండే గ్రామాలు అభివృద్ధి చెందేందుకు ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఏ ఏ పనులకు ఎంత నిధులు కేటాయించాలో ప్రజలు అందరి సమక్షంలో చర్చించుకోవాలని ఆయనే సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వార నూకరాజువివిధ గ్రామా పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ వంద రూపాయలు సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా

### పర్యాటక శాఖ రాష్ట్ర డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు





**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అక్టోబర్ నెల 26 నుండి ప్రారంభించిన సభ్యత నమోదు కార్యక్రమం చురుగ్గా కొనసాగుతుందని పర్యాటకశాఖ రాష్ట్ర డైరెక్టర్ రమేష్ నాయుడు అన్నారు. బుధవారం మండలంలో గదబపాలెం, చిట్టింపాడు, మూలపేట, పంచాయతీలో ఏపీ టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ 100 రూపాయలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రతి కుటుంబానికి ఎంతో ధైర్యానికి బాధ్యతలను గుర్తు చేస్తూ భరోసాని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. సభ్యత్వం తీసుకున్న కార్యకర్తకు ఎటువంటి ప్రమాదం జరిగిన మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు అందివ్వడం జరుగుతుందని అదేవిధంగా ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల రూపాయలు పెంచాలని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందాలని ఆయన ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు శోభ శ్రీనివాస్ రాష్ట్ర ఎస్టీసెల్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ స్వామి నాయుడు యూనిట్ ఇంచార్జ్ పొట్టుకూరి సన్యాసిరావు నాగు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కదిలిన యంత్రాంగం ఇప్పటికైనా న్యాయం జరిగిన

### పిక్కి స్వామి



**నక్కపల్లి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలో పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగినట్లు గతంలో ఆరోపించరు ఇప్పటికీ కదిలిన జిల్లా యంత్రాంగం పీక్కి స్వామి ఇచ్చిన ఫిర్యాదు పై కదిలివచ్చిన యంత్రాంగం.గ్రామానికి న్యాయం జరుగుతుంది అని ఎంక్వేరీ విచారణ దగ్గరకు కదలి వచ్చిన గ్రామ ప్రజలు. నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ పెదవేగి రాజశేఖర్ లక్షల సొమ్ము అధికార దుర్వినియోగం చేసి గ్రామాన్ని దోచిన విధానం పై విచారణ జిల్లా పంచాయతీ అధికారి శిరీషరాణి జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ పూర్తిగా జరిపి ఎటువంటి పని లేకుండా డ్రా చేసిన సొమ్మును మొత్తం అధికార దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తినీ విధుల నుంచి తొలగించి గ్రామం నుంచి దోచిన డబ్బుని తిరిగి గ్రామానికి కడతారని కదిలి వచ్చిన ప్రజలు, గ్రామంలో ప్రజలు అధికార దుర్వినియోగానికి పాల్పడిన పెదవేగి రాజశేఖర్ పై పోరాటం చేస్తున్నందుకు ఊరుకు డబ్బు కట్టిస్తాడు అన్న నమ్మకంతో ప్రజలు ప్రశంసఅభినందనలు పిక్కి స్వామి పై గురుపిస్తున్నారు. ఆధారాలతో డిపిఓ విచారణలో పిక్కి స్వామి గ్రౌండ్ లెవెల్ లో వర్క్ లేనందున వాటిని ఆధారాలతో చూపినందున పెదవేగి రాజశేఖర్ సస్పెన్షన్ అయ్యి గ్రామానికి సొమ్ము వస్తుందని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు

# కుండలేశ్వరంలో ప్రమాదకరంగా రహదారి



**కాట్రేనికోన నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కుండలేశ్వరం వద్ద ఏటిగట్టు రహదారి ప్రమాదకరంగా మారింది. ఇటీవల వచ్చిన వరదల కారణంగా ఏటుగట్టి రహదారి కొంతమేర దిగబడింది. ఉన్నతాధికారులు పరిశీలించి మరమ్మతులు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరమత్తు పనులు చేపట్టినప్పటికీ రహదారి కృంగిపోయింది. కార్తీక మాసం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# టీచర్ అవతారమెత్తిన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ.నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హుకుంపేట మండల పర్యటనలో భాగంలో బుధవారం పెదగరువు గిరిజన ఆశ్రమ సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు పరిశీలించారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులు విద్యా సామర్థ్యలు పరీశించారు. ఈ సందర్బంగా మాస్టరు అవతారమెత్తిన కలెక్టర్ విద్యార్థునికులకు లెక్కలు నేర్పించి వారితో లెక్కలు చేయంచారు.

# ఎర్రగొండ నీలవరం తీగల మెట్ట లో వైద్య శిబిరాలు

### వైద్యాధికారి డివి హేమంత్





**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలో అతి మారుమూల యూ.చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఎత్తైన కొండలపై ఉన్న మారుమూల గ్రామాలైన ఎర్రగొండ నీలవరం తీగల మెట్ట ల్లో వైద్యాధికారి డివి హేమంత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు బుధవారంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న జ్వర పీడితులను పరీక్షించి ఆర్డిటి రక్త పరీక్షలు వంటివి నిర్వహించారు. అదేవిధంగా ఈ వైద్య శిబిరాల్లో ఏఎంసీ మరియు పిఎంసిలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలగిరిజనులతో వైద్యాధికారి డివి హేమంత్ మాట్లాడుతూ ఎటువంటి రోగాలు బారిన పడిన వెను వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలివచ్చి వైద్య శిక్షణ చేయించుకోవాలని ఆయన సూచించారు అదేవిధంగా వేడి నీటిని ప్రతి ఒక్కరు తాగాలని అలాంటప్పుడే ఎటువంటి జ్వరాలు బారిన పడకుండా ఉంటారని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్సీ ఏఎన్ఎం యూ. చిడి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 14-11-2024

# డ్రోన్ల సాయంతో గంజాయి సాగుకు చెక్

**ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారులు...**



**అల్లూరి జిల్లా.డుంబ్రిగుడ.నవంబర్ 13. అఖండ భూమి):** ఆంధ్రప్రదేశ్ లో గంజాయి సాగును అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం విన్నూత కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టనుంది. డ్రోన్ల సాయంతో గంజాయి పెంపకం దారుల ఆట కట్టించాలని పోలీసులు ప్లాన్ వేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో 3.55 ఎకరాల్లో డ్రోన్ల సాయంతో గంజాయి సాగును అధికారులు ద్వసం చేశారు.గంజాయి సాగును సమూలంగా అరికట్టాలనే ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.

# అందాల అరకులోయలో ఉచిత వైద్య శిబిరం

## వైద్యాధికారి.. ఉదయ ప్రశాంత్



**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. నవంబర్ 13.(అఖండ భూమి ):**అందాల అరకులోయ మండలంలోని బసక్కిలో మాడగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఉదయ ప్రశాంత్, జ్యోతి స్వరూప ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 60 మంది గిరిజనులకు పరీక్షలు నిర్వహించి, మందులు ప. పంపిణీ చేశారు.ఈవైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా పాల్గొని ఇంటింటికి వెళ్లి గిరిజనుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని అవగాహన కల్పించారు.

# మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఫార్మసిస్ట్ పై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు**







**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా నంద్యాల, నవంబరు 13 (అఖండ భూమి) :** పాణ్యం మండలంలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ప్రసవాల వివరాలను మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు ప్రసవాల రిజిస్టరు, మందుల స్టాక్ వివరాలు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించి ఆసుపత్రి పనితీరు సక్రమంగా లేదని పనితీరు మెరుగుపరచుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఔషధ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఫార్మసిస్ట్ పనితీరు సక్రమంగా లేకపోవడంతో క్రమశిక్షణా చర్యలు గైకొనాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ చర్యలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బిపి, షుగర్ పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నిస్తూ కలెక్టర్ స్వయంగా వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఔషధ , హెల్త్ కార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య కేంద్రాధికారి డా. సునీత, ఇతర వైద్య సిబ్బంది ఆసుపత్రిలో ఉన్నారు.

# ఇసుక డిపోల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



**నంద్యాల, నవంబర్ 13 (అఖండ భూమి) :** జిల్లాలోని ఆత్మకూరు, డోన్ నియోజకవర్గాలలో ఇసుక రీచ్ లు లేనందున ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిన్న తరహా వినియోగదారుల కోసం ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో ఇసుక డిపోలు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను ఇసుక రూ.884/-లు, డోన్ నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను రూ.744/- చొప్పున ధర నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. సదరు దరఖాస్తు చేసుకునే ప్రైవేట్ వ్యక్తులకు గనుల శాఖ మినరల్ డీలర్ లైసెన్సు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరకు మాత్రమే ఇసుక సరఫరా చేయాల్సి వుంటుందన్నారు.. నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునేవారు స్వంతభూమి, రవాణా వాహన వివరాలు కలిగిన పత్రాలతో ఈనెల 19వ తేదీలోగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం సమీపంలో ఉన్న క్రాంతి నగర్ లోని జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొప్పుల వెలమ రాష్ట్ర డైరెక్టర్ గా రాజన్న వీర సూర్యచంద్ర

**అనకాపల్లి జిల్లా నాతోరీరు మండలం నవంబర్ 13 (అఖండ భూమి) :** నాతవరం మండలం చెర్లోపాలెం పంచాయతీ గ్రామ శివారు లక్ష్యం పురం గ్రామానికి చెందిన రాజానవీర సూరి చంద్ర నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజానవీరశూరచంద్రా ఆంధ్రప్రదేశ్ వెలమ కార్పు రేషన్ డైరెక్టర్ గా నియమితులైన వారికి నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తలు ఎన్డీఏ కూటమి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సామాజిక వర్గానికి చెందిన వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో సభ్యులుగా నియమితులైన సూర్యచంద్ర నియోజవర్గంలో గల బీసీ సామాజిక వర్గంలో గల బహుజనులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నామని వారు తెలిపారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**సూర్యాపేట,ఆత్మకూర్ (ఎస్) నవంబర్ 13,(అఖండ బూమి):** దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలను కల్పించాలని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ రావు తెలిపారు. బుధవారం మండలం పరిధిలోని తుమ్మల పెన్పాడు ఐకెపి మరియు ఆత్మకూరులోని ఎం ఎ సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేసి ఆయన మాట్లాడరు. దాని వివరాలను ట్యాబ్ ఎంట్రీ, రైతువారి రిజిస్టర్లు మరియు కాంటాలను పరిశీలన చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైల్స్ పై అధికారులు సిబ్బందితో సమీక్షా నిర్వహించారు. కార్యక్రమంలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ ఏపీఎం మంజుల, అర్ ఐ స్వప్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వస్త్రాలు, దుప్పట్ల పంపిణీ



**బెల్లంపల్లి నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి చంద్రవెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో గిరిజన లంబాడి దళిత నిరుపేదలకుతిలక్ వాకర్ అసోసెషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా 250 పైచిలుకు మందికి చలికి పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని దుప్పట్లు ఇతర వస్త్రాలు పంపిణీ చేయడమైనది గ్రామ మాజీ సర్పంచ్ అశోక్,ఇతర పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.దాతలు ముందుకు వచ్చి దుప్పట్లు ఇతర వస్త్రాలు అందివ్వడం ఎంతో సంతోషకరమైన విషయం దాతలు ఇదే విధంగా ముందు ముందు సహకరించాలని వారికి మనసు పూర్తిగా వాకర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపారు.అదేవిదంగా ఆల్ ఇండియా మార్వాడి యువ మోర్చ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి స్వీట్ బాక్స్ పంపిణి చేసినవారు బాలు మారు, కృష్ణ కాంత సోనీ,అదేవిధంగా ఈ కార్యక్రమానికి సహకరించిన తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇవే కాకుండా ఇంకా చాలా సోషల్ వర్క్ వాకర్స్ వారి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ఫ్రీజర్ బాడీ అందివ్వడంతోపాటు ఉచితంగా ప్రతి ఆదివారం బెల్లంపల్లి మార్కెట్ చౌరస్తా వద్ద ఉదయం 8 గంటలకు అల్పాహారం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది.ఏ విధంగా ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపినారు .ఈ కార్యక్రమాల్లో ఈరోజు పాలకొన్న చంద్రవెల్లి గ్రామస్తులు గ్రామ పెద్దలు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రత్నం రాజన్న,రంగ రామన్న, కంటెవాడ నాగేష్ కుమార్,గెల్లి జయరాం యాదవ్, గరిగే రాజ్ కుమార్,భోగ శ్రీనివాస్,ముత్తె వెంకట్ రాజం,ఎలిగేటి నరసింహులు,గంట శ్రీనివాస్,రత్నం ఐలయ్య,తిప్ప రాజయ్య,కజ్జం రమేష్, మేకల రాజయ్య,లింగాల రాజేశం,గైని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

# గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి):** నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, ఆర్సిఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, గాడ్జెస్,ఎలక్ట్రానిక్ పరికరాలు, అనుమతి లేని సామాగ్రిని, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. సెంటర్ లలో సి.సి . కెమెరాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, ఆర్సిఒ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్యాపేటలో మొత్తం 30 సెంటర్లు ఏర్పాటు చేశాం**

**8951 అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు.**

**సూపర్ ఇంటెండెంట్ బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పించిన జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వర రావు**

**సూర్యాపేట నవంబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ -%×××% పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చీఫ్ సూపర్ ఇంటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు రూట్ ఆఫీసర్లు కు రీజనల్ కోఆర్డినేటర్ ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వెంకటేశులుతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఈనెల 17 ,18 తేదీలలో నిర్వహించే గ్రూప్ %×××% పరీక్షకు సూర్యాపేటలో మొత్తం 30 పరీక్ష కేంద్రాలు ఉండగా 8951 విద్యార్థులు పరీక్ష కు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రానికి అనుమతించేటప్పుడు విద్యార్థుల హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డును తనిఖీ చేసి పంపాలని పేర్కొన్నారు . మొత్తం 68 బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల ను అందుబాటులో ఉంచామని ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ తీసుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రంలో ఫర్నిచర్ ,త్రాగునీరు మెడికల్ కిట్ అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులకు అనుమతి లేదని అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని గుర్తు చేశారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ త్వరగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి):** తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం యొక్క తేమశాతం పరిశీలించి, నిబంధనల మేరకు కొనుగోలు చేయాలనీ, కొనుగోలు చేసిన ధాన్యం ను సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. రైతులకు రెండు, మూడు రోజుల్లో చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ రహీముద్దీన్, సెంటర్ ఇన్చార్జి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలల అస్తిత్వం కోసం పోరాటం



**సూర్యాపేట, నవంబర్ 13,(అఖండ బూమి):** మాలల హక్కులను అస్తిత్వాన్ని కాపాడేందుకు పోరాటం చేస్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్ చెన్నయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొంత మంది ఎమ్మెల్యే, నాయకులు కావాలనే మాలలపై, మాలల ఎమ్మెల్యేలపై అనుచిత వాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాలలపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదమ్ముల వలె కలిసి ఉన్న మాల మాదిగలను విడగొట్టేలా బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. వచ్చే నెల 1న జింఖానా గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జన సభ, ఈ నెల 23న నల్లగొండలో జరిగే మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సూర్యాపేట జిల్లా ఇంచార్జిగా మేక వెంకన్న, నల్లగొండ జిల్లా ఇంచార్జిగా తాళ్లపల్లి రాజులను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్లు చంద దాసు, మద్దూరి కుమార్, తల్లమల్ల ప్రకాష్, గాజుల రాంబాయమ్మ, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, నాయకులు బొల్లెద్దు మహేష్, కూరపాటి సతీష్, దాసరి కోటయ్య, దాసరి కళావతి, నాగట్టి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి**



**సూర్యాపేట, నవంబర్ 13,(అఖండ బూమి):** చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని భారత జాతీయ మహిళా సమైక్య(ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. బుధవారం కాశంపేట గ్రామంలో జాతీయ మహిళా సమైక్య సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సమాజంలో మహిళలకు అణిచివేతకు గురవుతున్నారని రెండవ తరగతి పౌరులుగా చూడబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా పురుషుడుతో సమానంగా ఎదగాలి గాని మహిళలు అనేక హింసలకు బలవుతున్నారని మహిళలపై రోజురోజుకు దాడులు అత్యాచారాలు, గృహహింసలు, పెరుగుతున్నాయని వీటిని అరికట్టటానికి బలమైన చట్టాలు రావాలని అన్నారు. స్త్రీలకు విద్య, వైద్యం సౌకర్యాలు పెంచాలని వారి ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కాసింపేట గ్రామ కార్యదర్శి పొదిల లింగయ్య, సంఘ%శీ% జిల్లా నాయకురాలు పొదిల వెంకటమ్మ, సోమశెట్టి జయమ్మ, పొదిల సంధ్య, పొదిల నాగమణి, సోమ శెట్టి రాణి, వెంకటమ్మ, జ్యోతి, రామ నర్సమ్మ, సునీత, అనిత మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్ళ పంపిణీ





**బూర్గంపహాడ్,నవంబర్ 13 (అఖండభూమి):** బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామంలో తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు,తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్,నీలిమ దంపతుల సౌజన్యంతో బుధవారం 12 సైకిళ్ళ పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమశ్రీ కి ఈ సైకిళ్ళను అందజేశారు.పాఠశాలలకు వచ్చే బాలికలకు ఇబ్బందులు లేకుండా సైకిల్లు అందించినట్లు ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్,మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ,విజయ రేణుక, జగన్మోహన్,వనమా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త మారుతి డిజైర్

ప్రారంభ ధర రూ.6.79 లక్షలు




కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ సరికొత్త మాడల్‌ను దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. కాంప్యాక్ట్ సెడాన్ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా నయా డిజైర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు రూ.6.79 లక్షలు మొదలుకొని రూ.10.14 లక్షల గరిష్ఠ స్థాయిలో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. నాలుగో జనరేషన్‌గా విడుదల చేసిన ఈ కారు నాలుగు రకాల్లో లభించనున్నది. 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్ మాన్యువల్ గేర్‌బాక్స్ కారు 24.79 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనుండగా, ఏఎంటీ బాక్స్ మాడల్ 25.71 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. అలాగే త్వరలో అందుబాటులోకి రానున్న సీఎన్‌జీ మాడల్ కిలోకు 33.73 కిలోమీటర్లు మైలేజీ ఇవ్వనున్నది. టిగోర్, అమేజ్, హ్యూందాయ్ ఔరాలకు పోటీగా సంస్థ ఈ వాహనాన్ని విడుదల చేసింది. ఈ సందర్భంగా మారుతి సుజుకీ ఇండియా ఎండీ, సీఈవో హిసాషీ టకేచి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత పెంచాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఈ డిజైర్ కార్లు 30 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈ నయా మాడల్‌ను కొనుగోలుదారుల అభిరుచికి తగ్గట్టుగా తీర్చిదిద్దడానికి రూ.1,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు.

# ఎయిర్‌ఇండియాలో విస్తారా విలీనం సింగపూర్‌కు చివరి సర్వీసు




గత పదేండ్లుగా దేశీయంగా విమాన సేవలు అందించిన విస్తారా ఎయిర్‌లైన్స్ ఇక కాలగర్భంలో కలిసిపోతున్నది. సంస్థ మంగళవారం నుంచి టాటా గ్రూపునకు చెందిన ఎయిర్ ఇండియాలో విలీనం కానుండటమే ఇందుకు కారణం. దీంతో సోమవారం కంపెనీ దేశీయంగా ముంబై నుంచి ఢిల్లీకి, అలాగే అంతర్జాతీయ రూట్‌లో ఢిల్లీ నుంచి సింగపూర్‌ల మధ్య నడుపుతున్న సర్వీసులు చివరివి కానున్నాయి. భారత్‌లో విమాన సేవలు అందించాలనే ఉద్దేశంతో జనవరి 9, 2015న ఢిల్లీ నుంచి ముంబైకి తన తొలి సర్వీసును ప్రారంభించింది. చివరి సర్వీసు కూడా ఇదే రూట్‌లో నడవనుండటం విశేషం. సోమవారం రాత్రి 10.50 గంటలకు ముంబైలో బయలుదేరనున్న యూకే 986 సర్వీసు ఢిల్లీకి 11.50 గంటలకు చేరుకోనున్నది. అలాగే ఢిల్లీ నుంచి సింగపూర్‌కు రాత్రి 11.45 గంటలకు బయలుదేరి వెళ్లనున్నది. టాటా గ్రూపు, సింగపూర్ ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా విస్తారా ఎయిర్‌లైన్స్‌ను గతంలో ఏర్పాటు చేశాయి. గత రెండు నెలల్లో ఎయిర్ ఇండియాలో విలీనమైన రెండో సంస్థ విస్తారా కావడం విశేషం. గత నెలలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌ను విలీనం చేసుకున్నది.

# వన్నె తగ్గిన బంగారం మార్కెట్‌లో క్రమేణా క్షీణిస్తున్న ధరలు

తులం మరో రూ.600 పతనం

హైదరాబాద్‌లో 79వేల దిగువకు

రూ.94వేల వద్ద కిలో వెండి రేటు



గోల్డ్ మార్కెట్ వెలవెలబోతున్నది. దేశీయ విపణిలో 10 రోజుల కిందటిదాకా ఆల్‌టైమ్ హైలను తాకిన బంగారం ధరలు.. ఇప్పుడు దిద్దుబాటుకు గురవుతున్నాయి. రోజుకింత తగ్గుముఖం పడుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి రేటు మరో రూ.600 పడిపోయి రూ.79వేల మార్కుకు దిగువన రూ.78,760 వద్ద నిలిచింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా బంగారు ఆభరణాలు) 10 గ్రాములు రూ.550 దిగజారి రూ.72,200 వద్ద స్థిరపడింది. అయితే ఢిల్లీలో 24 క్యారెట్ తులం విలువ రూ.79,550గా ఉన్నది. గతంతో పోల్చితే రూ.450 తగ్గింది. ఇక అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, దేశీయంగా కానరాని డిమాండ్ వల్లే ధరలు తగ్గుతున్నాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. నిజానికి దీపావళి రోజున ఆల్‌టైమ్ హైని తాకుతూ 24 క్యారెట్ పసిడి ధర తులం రూ.82,400 పలికింది. కానీ ఈ పది రోజు ల్లో రూ.3,000-3,500 మేర దిగొచ్చింది. వెండి ధరలూ నేలచూపుల్నే చూస్తున్నాయి. ఢిల్లీలో కిలో ధర రూ.600 పడిపోయి రూ.94,000కు పరిమితమైంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్సు గోల్డ్ 2,650 డాలర్లుగా ఉన్నది. సిల్వర్ 31.52 డాలర్లుగా నమోదైంది.

### మరింతగా తగ్గుముఖం: ఫెడ్ రిజర్వ్...

బంగారం, వెండి ధరలు రాబోయే రోజుల్లో మరింతగా తగ్గుముఖం పట్టవచ్చని అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ అంచనా వేస్తున్నది. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో మదుపరులు తమ పెట్టుబడులను బంగారం, వెండి నుంచి తిరిగి ఈక్విటీలు, బాండ్ మార్కెట్ల వైపు మళ్లిస్తున్నారని, అందుకే గోల్డ్, సిల్వర్ మార్కెట్లలో ఈ కరెక్షన్ ఉందని మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. దీంతో ముున్ముందు ధరల్లో మరింత దిద్దుబాటుకు అవకాశాలూ లేకపోలేదని వారు చెప్తున్నారు. ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలు సైతం మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు.

# రూపాయికి ట్రంప్ సెగ




కరెన్సీ విలువ 8-10 శాతం తగ్గొచ్చని

ఎస్బీఐ అంచనా ఇప్పటికే జీవనకాల

కనిష్ఠానికి క్షీణించిన రుపీ

డాలర్‌తో పోల్చితే మారకపు రేటు 84.38 వద్దకు పతనం

ఫారెక్స్ మార్కెట్‌లో వరుసగా నీరసిస్తున్న భారతీయ కరెన్సీ

వచ్చే నాలుగేండ్లలో రూపాయి మారకం విలువ 8-10 శాతం పడిపోవచ్చని ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ అంచనా వేస్తున్నది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నేపథ్యంలో తాజాగా ఎస్బీఐ ఓ నివేదికను విడుదల చేసింది. ఇందులో ట్రంప్ హయాంలో డాలర్‌తో పోల్చితే రుపీ మారకపు రేటు మరో రూ.10దాకా క్షీణించవచ్చని అభిప్రాయపడటం గమనార్హం. '2024 అమెరికా అధ్యక్ష ఎన్నికలు: భారత్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ 2.0 ప్రభావమెంత?' అన్న శీర్షికతో ఈ రిపోర్టు వచ్చింది.

### మిశ్రమ ఫలితాలు...

ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠమెక్కితే భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఉండవచ్చని ఎస్బీఐ విశ్లేషిస్తున్నది. ముందుగా దేశానికి ఎదురయ్యే సవాళ్ల విషయానికొస్తే.. అమెరికాకు భారత్ నుంచి వెళ్లే ఎగుమతులపై టారీఫ్‌లు పెరగవచ్చని, హెచ్-1బీ వీసాలపై కొత్తగా ఆంక్షలు రావచ్చని, ఫారెక్స్ మార్కెట్‌లో ఒడిదొడుకులకు ఆస్కారం ఉండొచ్చని అంటున్నది. ఈ క్రమంలోనే డాలర్ విలువ మరింత బలోపేతమై రూపాయి మారకం విలువ పతనం కావచ్చని అంచనా వేస్తున్నది. ఇందులో భాగంగానే 8-10 శాతం మేర రుపీ నష్టపోవచ్చని హెచ్చరిస్తున్నది. అయితే భారతీయ తయారీ రంగానికి ప్రోత్సాహకాలు లభించవచ్చని, కొత్త మార్కెట్లకు ఎగుమతులు విస్తరించే వీలుందని, ఆర్థిక స్వావలంబన పెరగవచ్చని కూడా చెప్తున్నది.


### తొలిసారీ అంతే..

అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైనప్పుడూ రూపాయి విలువ దారుణంగా దెబ్బతిన్నదని ఎస్బీఐ ఈ సందర్భంగా గుర్తుచేసింది. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌కు ముందు అధికారంలో ఉన్న ట్రంప్ హయాం లో డాలర్‌తో రుపీ మారకపు రేటు 11 శాతం పతనమైందని చెప్పింది. అయితే జో బైడెన్ హయాంలో కంటే ఇది తక్కువేనని కూడా పేర్కొన్నది. హెచ్-1బీ వీసాల నిబంధనల్ని కఠినతరం చేస్తే ఐటీ, దాని అనుబంధ రంగాల సంస్థలపై ఖర్చుల భారం పెరుగుతుందని కూడా చెప్తున్నది. దీనివల్ల అమెరికా కార్యకలాపాల కోసం ఇక్కడివారిని ఉద్యోగాల్లోకి తీసుకోలేకపోవచ్చని, దేశీయ నియామకాలపై ఇది ప్రభావం చూపవచ్చని కూడా విశ్లేషించింది.

### ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఒక పైసా దిగజారి సోమవారం మునుపెన్నడూ లేనివిధంగా 84.38 వద్దకు పడిపోయింది. దీంతో డాలర్ ఇండెక్స్‌లో భారతీయ కరెన్సీ మెరుగుపడుతున్నా, దేశీయ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు తగ్గుతున్నా.. రుపీ ఇంకా ఒత్తిడిలోనే ఉందని తాజా సరళిని ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. మరోవైపు పరిస్థితులు ఇలాగే ఉంటే దేశీయ దిగుమతులు భారమవుతాయని, ముఖ్యంగా ముడి చమురు ధరలు పెరిగి పెట్రో ఉత్పత్తుల రేట్లు ఎగిసిపడుతాయన్న ఆందోళనలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే ద్రవ్యోల్బణం ఇంకా భగ్గుమంటుందని, రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల కోతలు మరింత ఆలస్యం కావచ్చన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. దాంతో అన్ని రంగాల్లో వృద్ధిరేటు మందగిస్తుందన్న భయాలు కనిపిస్తున్నాయి.

# అంబానీ ఇల్లు యాంటిలియాను మించిన భారీ, లగ్జరీ భవనం..! ఎవరిది, ఎక్కడ ఉందో తెలుసా





గత కొంతకాలంగా పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. అక్కడి ప్రజలు ఆహారం కోసం పడరానిపాట్లు పడుతున్నారు. కానీ, పాకిస్తాన్‌లోని అన్ని ప్రాంతాలు ఒకేలా లేవు. ఇక్కడ కూడా వారి రాజరిక జీవనశైలికి ప్రసిద్ధి చెందిన కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. భారతదేశంలో అత్యంత ఖరీదైన ఇల్లు ముఖేష్ అంబానీకి చెందినది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ నివాసం ముంబైలోని యాంటిలియా ఆకాశహర్మ్యం దేశంలోనే అత్యంత ఖరీదైన ఇల్లు. ఈ 27 అంతస్తుల భవనం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇళ్లలో ఒకటి. ఈ ఇంటి నిర్మాణం 2010 సంవత్సరంలో పూర్తయింది. ఈ ఇంటి పేరు యాంటిలియా. దీని ధర దాదాపు రూ.15,000 కోట్లు. భవనం ఎత్తు 173 మీటర్లు (568 అడుగులు), 6,070 చదరపు మీటర్ల (65,340 చదరపు అడుగులు)వైశాల్యంలో విస్తరించి ఉంది. అయితే, ఇంత ఖరీదైన భవనాన్ని మించిన మరో భారీ నివాసం కూడా ఉంది. ఈ ఇంటి ధర ఎంతో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మి, ఒళ్లంతా గింగిరాలు తిరగాల్సిందే..! అలాంటి ఇల్లు ఎవరిది..? ఎక్కడ ఉంది..? పూర్తి వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారింది. అక్కడి ప్రజలు ఆహారం కోసం పడరానిపాట్లు పడుతున్నారు. కానీ, పాకిస్తాన్‌లోని అన్ని ప్రాంతాలు ఒకేలా లేవు. ఇక్కడ కూడా వారి రాజరిక జీవనశైలికి ప్రసిద్ధి చెందిన కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. గుల్బర్గ్ పాకిస్తాన్‌లోని అటువంటి ప్రాంతం..! గుల్బర్గా విలాసవంతమైన విల్లాలు, భవనాలకు ప్రసిద్ధి చెందింది. దేశంలోని రాజకీయ నాయకులు, సినీ నటులు, వ్యాపారవేత్తలు ఎక్కువ మంది ఇక్కడే నివసిస్తుంటారు. పాకిస్థాన్‌లోని అత్యంత ఖరీదైన ఇల్లు కూడా ఇక్కడే ఉంది. గుల్బర్గ్ పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని అత్యంత అద్భుతమైన ప్రాంతాలలో ఒకటి. ఈ ప్రాంతమంతా గొప్పగొప్ప భారీ భవనాలు, ఖరీదైన గృహాల సముదాయాలతో ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ క్రమంలోనే ఇటీవల ఇక్కడ మరో భారీ, ఖరీదైన ఇల్లు నిర్మించబడింది. ఇది పాకిస్తాన్‌లోనే అత్యంత ఖరీదైన ఇల్లుగా రికార్డు సృష్టించింది.

### పాకిస్థాన్‌లో అత్యంత ఖరీదైన ఇల్లు..

పాకిస్థాన్‌లోని అత్యంత ఖరీదైన ఇంటి పేరు రాయల్ ప్యాలెస్. ఇది గుల్బర్గ్ సమీపంలో నిర్మించిన భారీ భవనం. ఇందులో స్విమ్మింగ్ పూల్, గ్యారేజ్, థియేటర్, జిమ్ వంటి గొప్ప సౌకర్యాలను కలిగి ఉంది. ఇందులో 10 భారీ బెడ్‌రూమ్‌లు, 9 బాత్‌రూమ్‌లు ఉన్నాయి. చూస్తే ఇది ఖచ్చితంగా ఇల్లు కాదు ప్యాలెస్ అని చెబుతారు. చూసేందుకు ఈ ఇల్లు విలాసవంతమైన హోటల్‌లా కనిపిస్తుంది. ఈ ఇంటి బయట ఓపెన్ ప్లేస్ కూడా చాలా ఉంది. ఇక్కడ చెట్లు, మొక్కలు గార్డెన్ ఏరియా కూడా చాలా పెద్దది. అమెరికా నుంచి తెచ్చిన ఎత్తైన చెట్లు, అలంకార లైట్ పోల్స్ మొరాకో నుండి దిగుమతి చేసుకున్నారు. ప్రవేశద్వారం వద్ద థాయిలాండ్-ప్రేరేపిత నీటి ఫౌంటెన్లు ఏర్పాటు చేశారు. ఇంత విలాసవంతమైన ఇంటి ధర మాత్రం %ూఖ=% 125 కోట్లుగా సమాచారం. (దీని ధర దాదాపు 39 కోట్ల రూపాయలకు సమానం.) పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ సుమారు 2 మిలియన్ల జనాభాను కలిగి ఉంది. ఇది దేశంలో తొమ్మిదవ అత్యధిక జనాభా కలిగిన నగరంగా నిలిచింది. ఈ నగరం 1960లలో ప్రణాళికాబద్ధంగా నిర్మించబడింది. నేడు ఈ నగరం నివసించడానికి పాకిస్తాన్‌లోని అత్యంత ఖరీదైన నగరాల్లో ఒకటి. అందుకే ఈ ప్రాంతం ధనవంతులదేనని చెబుతుంటారు.

# రాష్ట్ర ప్రభుత్వ సీఎంఆర్ ఎఫ్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి):** కామారెడ్డీ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో ఇబ్బందులతో అనారోగ్యంతో నియోజకవర్గ ప్రజలకు సకాలంలో సీఎం ఆర్ఆప్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# గుండ్ల చెరువులో చేప పిల్లల పంపిణీ చేసిన ఎంపీడీవో



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (అఖండ భూమి):** దోమకొండ మండల కేంద్రంలోని గుండ్ల చెరువులో చేప పిల్లల పంపిణీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కార్యక్రమం లో భాగంగా 91 640 చేప పిల్ల ల్లాను చెరువులో కలపడం జరిగింది. ఇందులో భాగంగా ఎంపీడీవో ,మత్స్యశాఖ అధికారులు మ,రియు దోమకొండ మండ,లం. మత్స్యకారులు,పెద్ద రాజా నర్సు .డైరెక్టర్లుఇతర లు . మత్స్యకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ సబ్ రిజిస్ట్రార్ వి కక్ష సాధింపు చర్యలు

ఏ జిల్లాలో లేని విధంగా ఆర్మూర్ రిజిస్ట్రార్కు గైడ్లైన్స్ ఎవరిచ్చారు..

మూడు గంటలకు ఒక రిజిస్ట్రేషన్.. రోజుకు నాలుగే..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్: 13 (అఖండ భూమి):** ఆర్మూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత రెండు నెలల నుండి కొత్తగా వచ్చిన సబ్ రిజిస్ట్రార్ మూడు గంటలకు ఒక రిజిస్ట్రేషన్ రోజుకు 4 రిజిస్ట్రేషన్ లే చేస్తున్నారని డాక్యుమెంట్ రైటర్లు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆరోపించారు. డాక్యుమెంట్ రైటర్లు బుధవారం దుకాణాలలో మూసివేసి ధర్నా చేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్లు 12 నుండి 15 రిజిస్ట్రేషన్లు చేసిన సందర్భాలు ఉన్నాయని వారికి ఎలా సాధ్యమైందని ఇప్పుడున్న రిజిస్టర్ మహేందర్ కు ఎందుకు సాధ్యం కావడం లేదని వారు ప్రశ్నించారు. లేఅవుట్ ప్లాట్ల కే రిజిస్ట్రేషన్లు చేయమంటున్నామని. నాన్ లేఅవుట్ ప్లాట్ లకు రిజిస్ట్రేషన్లు చేయమన్న చేయడం లేదన్నారు. ప్లాట్లు అమ్మినవారు. కొన్నవారు రిజిస్ట్రేషన్ కోసం వస్తే రోజుల తరబడి తిప్పుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డాక్యుమెంట్ రైటర్ల పై. రియల్ ఎస్టేట్ వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఒక పాలసీని తీసుకొచ్చి ఇంప్లిమెంట్ చేస్తే ఇబ్బంది ఉండదని. కానీ ఒక్కొక్క జిల్లాలో ఒక విధంగా రూల్స్ ని మార్చుతూ అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగే ఆర్మూర్ ప్రాంతంలో గత రెండు నెలల నుండి రిజిస్ట్రేషన్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని డాక్యుమెంట్ రైటర్లు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెలిపారు. పెద్దగా ఏమీ లాభాలు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడ్డాం కాబట్టి చేయక తప్పట్లేదని అన్నారు. ఇటువంటి రిజిస్ట్రార్ ను స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి బదిలీ చేయించాలని వారు కోరారు. లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి బదిలీ చేయిస్తామని వారు హెచ్చరించారు.

# నేడు మంత్రి జూపల్లి కృష్ణారావు..ఎమ్మెల్యే లు రాక



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్: 13 (అఖండ భూమి):** ఆర్మూర్ పెర్కిట్ వరి కొనుగోలు కేంద్రాలను ఎక్సైజ్. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పరిశీలించడానికి వస్తున్నట్లు ఆర్మూర్ నియోజకవర్గ నాయకుడు వినయ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెర్కిట్ హైవే వద్ద మంత్రి ఎమ్మెల్యేలను స్వాగత కార్యక్రమం ఉంటుందని ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.

# ప్రభాస్.. మరో పదేళ్లు తిరుగు లేనట్లే!



ప్రభాస్.. ఇది పేరు కాదు.. ఒక బ్రాండ్ అనే చెప్పాలి. నార్త్ టు సౌత్ తన టాలెంట్ తో ఓ రేంజ్ లో సినీ ఇండస్ట్రీని ఏలుతున్నారు. మాస్, సైన్స్ ఫిక్షన్, సోషియో ఫాంటసీ, పౌరాణికం.. అలా ఏ జోనర్ అయినా ప్రభాస్ నే ఎంచుకుంటున్నారు దర్శకులు. కటౌట్ చూసి నమ్మేయాలి డ్యూడ్ అన్న విధంగా ఉండే ప్రభాస్ డేట్స్ కోసం పోటీ పడుతున్నారు. ఇప్పటి వరకు 22 ఏళ్ల కెరీర్ లో అనేక హిట్స్ అందుకుని దూసుకుపోతున్నారు ప్రభాస్.తొలి సినిమా ఈశ్వర్ నుంచి రీసెంట్ గా వచ్చిన కల్కి 2898 ఏడీ మూవీ వరకు ప్రభాస్ తన ప్రతిభను చాటుతూనే ఉన్నారు. రెబల్ స్టార్ కృష్ణంరాజు వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చినా.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇప్పుడు మారుతి డైరెక్షన్ లో రాజా సాబ్ షూటింగ్ ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 10వ తేదీన రాజా సాబ్ తో సందడి చేయనున్నారు.ఇప్పుడు ప్రభాస్ లైనప్ లో రాజా సాబ్ కాకుండా సలార్-2, కల్కి-2, స్పిరిట్ వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటితో పాటు కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్, టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తో ఆయన వర్క్ చేయనున్నారని కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. త్వరలోనే అనౌన్స్మెంట్స్ కూడా రానున్నాయని టాక్ వస్తోంది. అదే సమయంలో ప్రముఖ నిర్మాణ సంస్థ హెూంబలే ఫిల్మ్స్ భారీ అప్డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే.ప్రభాస్ తో ఏకంగా వరుసగా మూడు సినిమాలు ప్లాన్ చేసింది హెూంబలే ఫిల్మ్స్ సంస్థ. ఆ మూడు సినిమాలను 2026, 2027, 2028లో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ సలార్ సీక్వెల్ రిలీజ్ తో జర్నీ ప్రారంభం అవుతుందని తెలిపింది. అయితే లోకేష్ కనగరాజ్, ప్రశాంత్ వర్మతో ప్రభాస్ చేయాల్సిన సినిమాలను హెూంబలే ఫిల్మ్స్ రూపొందించనుందని అప్పటి నుంచి జోరుగా ప్రచారం సాగుతోంది.అయితే ప్రభాస్ లైనప్ లో ఉన్న అన్ని సినిమాల బడ్జెట్ మొత్తం కలిపి దాదాపు రూ.3000 కోట్లకు పైగా ఉంటుందని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. ఆ చిత్రాలన్నీ రూ.5 వేల కోట్లకు పైగా వసూలు చేయనున్నాయని అంచనా వేస్తున్నారు. అలా మరో పదేళ్లకు పైగా ప్రభాస్ కెరీర్ కు తిరుగులేదని.. ఆయన డామినేషన్ సాగుతూనే ఉంటుందని చెబుతున్నారు. మరి ప్రభాస్ కొత్త చిత్రాలు ఎలా ఉంటాయో? ఎప్పుడు రిలీజ్ అవుతాయో? ఎంతటి వసూళ్లు సాధిస్తాయో? వేచి చూడాలి.

## రష్మిక డబుల్ షిఫ్టులకు
# సరైన రిజల్ట్ దక్కేనా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప మూవీతో నేషనల్ క్రష్ గా మారిపోయారు. స్టార్ హీరోయిన్ రష్మికకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. కిరాక్ పార్టీ మూవీతో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన కన్నడ బ్యూటీ.. ఇప్పుడు స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతున్నారు. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రష్మికకు గీతా గోవిందం, సరిలేరు నీకెవ్వరు, భీష్మ సినిమాలు స్టార్ డమ్ తెచ్చిపెట్టాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప మూవీతో నేషనల్ క్రష్ గా మారిపోయారు. వేరే లెవెల్ లో ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. అదే సమయంలో బాలీవుడ్ లో ఆమెకు అవకాశాలు క్యూ కట్టాయనే చెప్పాలి. బిగ్ బీ అమితాబ్ బచ్చన్ నటించిన గుడ్ బాయ్ మూవీలో నటించి మెప్పించారు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన యానిమల్ చిత్రంతో బాలీవుడ్ సినీ ప్రియులకు బాగా దగ్గరయ్యారు. ఇప్పుడు నార్త్ టు సౌత్ అనేక సినిమాల్లో నటిస్తున్నారు. భారీ ప్రాజెక్టుల్లో భాగమయ్యారు. తన అందం, అభినయంతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు రష్మిక. వరుస ప్రాజెక్టుల్లో నటిస్తూ బిజీ బిజీగా ఉంటున్న రష్మిక.. క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ప్రస్తుతం పుష్ప-2 సీక్వెల్ ను పూర్తి చేస్తున్నారు. మరో బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకునేందుకు రెడీ అవుతున్నారు. శ్రీవల్లి 2.0గా సినీ ప్రియులను మెప్పించనున్నారు. అదే సమయంలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సికిందర్ లో రష్మిక యాక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ మూవీ సాంగ్స్ షూట్ లో పాల్గొంటున్నారు. దీంతో రోజుకు రెండు షిఫ్టుల రూపంలో రష్మిక వర్క్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. డే టైమ్ లో పుష్ప-2 వర్క్ను పూర్తి చేస్తున్న రష్మిక.. ఆ తర్వాత సికిందర్ షూట్ లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. దీంతో రష్మిక బాగానే కష్టపడుతున్నారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అదే సమయంలో నేషనల్ క్రష్ చేతిలో చాలా సినిమాలు ఉన్నాయి. బాలీవుడ్ లో విక్కీ కౌశల్ తో చావా, ఆయుష్మాన్ ఖురానాతో థామా సినిమాలు చేస్తున్నారు. సౌత్ లో పుష్ప-2తో పాటు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేరలో యాక్ట్ చేస్తున్నారు. ధనుష్, నాగార్జున లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మరో పాన్ ఇండియా సినిమా రెయిన్ బోలో నటిస్తున్నారు. గర్ల్ ఫ్రెండ్ మూవీలో కూడా హీరోయిన్ గా కనిపించనున్నారు. మరి చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రష్మిక.. డబుల్ షిఫ్టులకు సరైన ప్రతిఫలం అందుకుంటారో లేదో వేచి చూడాలి.

## అమ్మ ఇచ్చిన
# ధైర్యంతోనే..!



క సినిమాతో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం ఆ సినిమా హిట్ తో మళ్లీ ట్రాక్ లోకి వచ్చాడు. ఎలాంటి సినీ నేపథ్యం లేని కిరణ్ అబ్బవరం తనకు తానుగా ఎలాగైనా నిరూపించుకోవాలని చెప్పి సినిమాల్లోకి వచ్చాడు. చిన్నప్పటి నుంచి ఎన్నో కష్టాలు పడ్డ కిరణ్ అబ్బవరం నేడు ఈ స్థాయికి రావడానికి అమ్మ ఇచ్చిన ధైర్యం, స్ఫూర్తి కారణమని అంటున్నాడు. చిన్నప్పటి నుంచి అమ్మ మా కోసం చాలా కష్టపడ్డదని ఆయన రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పారు.కడప జిల్లా రాయచోటి దగ్గర్లో ఉన్న పెద్ద కొడివండ్లపల్లి లో రైతు కుటుంబం నుంచి వచ్చిన కిరణ్ అబ్బవరం తన జీవితంలో ఏది అంత ఈజీగా రాలేదని అంటున్నాడు. పేద కుటుంబం అవ్వడం వల్ల చదువుకోవడానికి కూడా చాలా కష్టపడాల్సి వచ్చిందని. ఒక దశలో అమ్మ పుస్తెలు అమ్మి చదివించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు.నాతో పాటు అన్నయ్య బాగా చదుకోవాలని అమ్మ కువైట్ వెళ్లి అక్కడ ఉద్యోగం చేసి మాకు డబ్బులు పంపించేదని చెప్పారు. అన్న పెద్దవాడై ఉద్యోగం చేస్తున్న టైం లో అప్పులన్నీ తీర్చి అమ్మ ఒక ఇల్లు కూడా కొన్నది. తాను చదువుకుంటున్న టైం లో అన్నయ్య తనకు నెలకు నాలుగైదు వేల దాకా పంపించాడని చెప్పుకొచ్చారు కిరణ్ అబ్బవరం.బీటెక్ అనంతరం బెంగళూరులో జాబ్ చేస్తుండే వాడిని.. ఉద్యోగం మీద అంతగా ఆసక్తి అనిఒపించేది కాదు ఒకసారి నా సీనియర్ సినిమాల మీద ఆసక్తితో షార్ట్ ఫిలిమ్స్ చేస్తుండే వాడు. అతని వల్ల సినిమాల మీద ఆసక్తి కలిగింది. అలా హైదరాబాద్ కి వచ్చి చిన్న రూం లో అద్దెకి ఉన్నాను. సినిమా ఆఫీస్ ల చుట్టూ తిరిగాను. అలా రాజా వారు రాణి గారు ఛాన్స్ వచ్చింది. ఆ సినిమా సక్సెస్ అవ్వడంతో ఫ్రెండ్స్ తో కలిసి ఎస్.ఆర్ కళ్యాణ మండపం సినిమా చేశాం. ఆ సినిమాకు అన్నయ్య ఐదు లక్షల దాకా ఆర్థిక సాయం అందించారని చెప్పారు కిరణ్ అబ్బవరం.ఆ తర్వాత సెబాస్టియన్, వినరో భాగ్యము విష్ణు కథ, రూల్స్ రంజన్, మీటర్ వరుస ఆఫర్లు వచ్చాయని చెప్పుకొచ్చారు. సెబాస్టియన్ టైం లోనే అన్నయ్య రోడ్ యాక్సిడెంట్ లో చనిపోయాడు. తను కూడా నటించాలని ఉందని చెప్పాడు. కానీ అది జరగకుండానే వెళ్లిపోయాడని.. అది ఒక్కటి తనని బాధ పెడుతుందని అన్నారు కిరణ్ అబ్బవరం.రహస్య గోరక్ తో రాజా వారు రాణి గారు సినిమా చేశా. అప్పటి నుంచి తను చాలా సపోర్ట్ గా ఉంది. స్నేహితురాలిగా బాగా అర్థం చేసుకుంది. అమ్మకి బాగా నచ్చింది. అలా ఇద్దరం ఒకటయ్యామని చెప్పుకొచ్చారు కిరణ్ అబ్బవరం.

## గులాబీ అందంతో
# కియారా మాయ







బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ కియారా అద్వానీ ఎలా కనిపించినా అందరి ఫోకస్ తనవైపుకు తిప్పేసుకుంటుంది. బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ కియారా అద్వానీ ఎలా కనిపించినా అందరి ఫోకస్ తనవైపుకు తిప్పేసుకుంటుంది. ఇక సోషల్ మీడియాలో అమెకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఎలాంటి ఫొటో పోస్ట్ చేసినా కూడా ఇట్టే వైరల్ అవుతుంటాయి. ఇక లేటెస్ట్ ఫోటోషూట్‌లో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ గులాబీ పువ్వులతో ఆకట్టుకునే లుక్‌లో దర్శనమిచ్చింది. తెలుపు రంగు డ్రెస్‌పై ఎరుపు పూల డిజైన్ చేసిన ఈ ఔట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత హైలైట్ చేసింది. చేతిలో గులాబీ పువ్వుతో సరదాగా ఫోజులిచ్చిన కియారా, ఏదో ప్రత్యేకమైన ఫీలింగ్‌ను వ్యక్తం చేస్తూ కనిపించింది. ఈ ఫోటోలో ఆమె సింప్లిసిటీతో పాటు ఒక రొమాంటిక్ టచ్ కూడా కనిపిస్తోంది. ఆమె తన మేకప్, జ్యువెలరీ ఎంపికలు అంతా చాలా సింపుల్‌గా ఉండగా, ఈ రోజాల డిజైన్‌తో ఆమె లుక్ మరింత ఎలెగెంట్‌గా కనిపించింది. తన సహజ సొగసును మరింత ఎలివేట్ చేసేలా ఆమె అందాల ప్రదర్శన నెటిజన్లను ఆకర్షించింది. నాజూకైన పోజులు, మెరుస్తున్న లుక్స్‌తో కియారా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేకంగా నిలిచింది. ఈ ఫోటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అవి వైరల్‌గా మారాయి. కియారా అద్వానీ ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ గా దూసుకుపోతోంది. 'కబీర్ సింగ్' వంటి సూపర్ హిట్ సినిమాలతో అమ్మడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచింది. నటిగా, గ్లామర్ క్వీన్, స్టైలిష్ ఐకాన్‌గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. ఈ ఫోటోషూట్‌లో ఆమె డిఫరెంట్ లుక్ అభిమానులకు పెద్ద ఉత్సాహాన్ని కలిగించింది. ఇప్పటికి కియారా పలు హిందీ చిత్రాలతో పాటు సౌత్ ఇండియన్ సినిమాల్లోనూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. 'భరత్ అనే నేను' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అయిన కియారా, ఇప్పుడు రామ్ చరణ్ సరసన 'గేమ్ చేంజర్' చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా కోసం ఆమె అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. జనవరి 10న గేమ్ ఛేంజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559